VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No H/VJ/47

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

విశాలాంధ్ర

202058

సంపుటి 24 సంచిక 211 | విజయవాడ 8—11—74 శుక్రవారం | 4 పేజీలు 25 పైసలు

అత్యవసర పరిశ్రమగా బియ్యం మిల్లులు

మద్రాసు, నవంబరు 7

బియ్యపు మిల్లులను [illegible] వసర పరిశ్రమగా తమిళనాడు గవర్నర్ [illegible] రక్షణ [illegible] క్రింద పేర్కొంటూ ఒక ప్రకటన చేశారు [illegible] తమిళనాడు ప్రభుత్వ అసాధారణ గెజెట్‌లో యిగి ప్రకటించబడింది.

ఇదీలోకం

పది నెలలుగా మీకు జీతాలు రాలేదో పచ్చాయో నాకనవసరం నా అద్దె నాకివ్వండి

చోగ్యాల్ వైఖరిపై దోర్జీ విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 7

చోగ్యాల్ అనుసరిస్తున్న వైఖరి తన ప్రభుత్వానికి 'పెద్ద సమస్యగా పరిణమించిందని సిక్కిం ప్రధానమంత్రి దోర్జీ నేడిక్కడ తెలిపారు

అత్యధిక సంఖ్యలో తనకున్న ప్రజల తోడ్పాటుతో అన్ని అవరోధాలను అధిగమించగలమనే ఆశాభావం వ్యక్తం చేశారు

భారత నాయకులతో చర్చల అనంతరం దోర్జీ గాంగ్‌టక్ బయలుదేరి వెళ్ళటోయే ముందు చేసిన ప్రకటనలో మారిన పరిస్థితుల కనుగుణ్యంగా రాజకీయ విషయాల్లో చోగ్యాల్ మారకపోవడమే ఒక సమస్య అన్నారు

చోగ్యాల్ అయనకున్న కొద్దిపాటి అనుచరులు ప్రజాభీష్టాన్ని త్రోసిపుచ్చడానికి ఇంకా ప్రయత్నాలు చేస్తునే వున్నారని తెలిపారు

భారత ప్రధానమంత్రితోను, విదేశ వ్యవహారాలమంత్రితోను జరిపిన చర్చలు స్వేచ్ఛగా నిష్కపటంగాను వున్నాయని తెలిపారు

భారత నాయకులు సిక్కిం సమస్యలను, ప్రజల బాధలను అర్థం చేసుకొన్నందుకు సంతోష పడుతున్నానని తెలిపారు

భారత - సోవియట్ సహకారాభివృద్ధి

అక్టోబరు విప్లవ వార్షికోత్సవసభలో గ్రోమికో ప్రకటన

మాస్కో, నవంబరు 6

భారత్ సోవియట్ యూనియన్ల మధ్య సహకారాన్ని పటిష్టవంతంగా అభివృద్ధిపర చేందుకు సోవియట్ యూనియన్ అన్ని విధాల కృషి చేస్తుందని సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు చెప్పారు.

ఆసియాలోను, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లోను శాంతి స్థాపనకు ఉభయ దేశాలమధ్య సన్నిహిత స్నేహ సంబంధాలు అత్యంత అవసరమనీ, భారత - సోవియట్ సహకార పరిధి అత్యంత విస్తృతమైనదనీ అక్టోబరు విప్లవ 57 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని క్రెమ్లిన్ భవనంలో జరిగిన సభలో గ్రోమికో ప్రసంగిస్తూ చెప్పారు

సమావేశానికి సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిద్ బ్రెజ్నేవ్, ప్రధానమంత్రి అలెక్సీ కొసిగిన్, అధ్యక్షులు నికొలాయ్ పోద్గోర్నీ తదితర సోవియట్ నాయకులు హాజరయ్యారు

ఉపఖండంలో సాధారణ సంబంధాలు ఏర్పరచుకోడానికి భారత్ పాకిస్తాన్, బంగ్లాదేశ్ చేసిన కృషిని గ్రోమికో ప్రశంసించారు

హిందుస్తాన్ ద్వీపకల్పంలో మామూలు పరిస్థితులు కొనసాగడం ఎంత తీవ్రమైన సమస్యలనైనా అందరు సమావేశమై చర్చల ద్వారా పరిష్కరించుకోడం సాధ్యమని రుజువు చేస్తోందని అన్నారు

ఉపఖండంలోని దేశాలు సోవియట్ యూనియన్ చేస్తున్న కృషి ప్రాధాన్యతను గుర్తిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు

ప్రపంచ శాంతికి భారత - సోవియట్ సహకారం ప్రాధాన్యత ఎంతగానో కలదనీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో సోవియట్ యూనియన్‌కు మంచి సంబంధాలు కలవనీ ఆయన చెప్పారు

పశ్చిమ జర్మనీతో సోవియట్ యూనియన్ దీర్ఘకాల ప్రాతిపదికపై సంబంధాలను

(మిగతా 3 వ పేజీలో)

మహారాష్ట్ర మంత్రి రాజీనామా

బొంబాయి, నవంబరు 7

మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ నామ్‌జోషి నేడు మంత్రివర్గానికి రాజీనామా చేశారు

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ సందర్భంగా మంత్రివర్గం నుండి తొలగించ నున్నట్లు తెలియచేసిన వెంటనే శ్రీ నామ్‌జోషి రాజీనామా చేశారు.

పారిశ్రామికభద్రత ఆవశ్యకత

కేంద్ర కార్మికమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబరు 7

ఉత్పత్తిని ఎక్కువ చేయవలసిన అవసరం దృష్ట్యా పారిశ్రామిక భద్రత వుండే విధంగా చూడటం అవసరమని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె వి రఘునాథరెడ్డి నేడిక్కడ వొక్కి చెప్పారు

కార్మికులకు పారిశ్రామిక, భద్రత ఆరోగ్యంపై ఐదురోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పారిశ్రామిక ప్రమాదాలను తగ్గించేందుకుగాను కార్మికులకు పారిశ్రామిక భద్రతా చర్యలపై శిక్షణ ఇవ్వటం అవసరమన్నారు పారిశ్రామిక ప్రమాదాలను నివారించటం మేనేజ్‌మెంట్ల ట్రేడ్ యూనియన్ల బాధ్యతన్నారు

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య ప్రసంగిస్తూ కార్మికులకు మేనేజ్‌మెంట్‌యే భద్రత రక్షణ నిచ్చేందుకుగాను కార్మిక చట్టాన్ని సవరించా లన్నారు

హైదరాబాద్ జైలుకు ధర్మతేజ తరలింపు

హైదరాబాద్, నవంబరు 7

జయంతి షిప్పింగ్ కంపెనీ ఖాతాల కేసుకు సంబంధించి జైలుశిక్ష అనుభవిస్తున్న జయంతి ధర్మతేజను ఢిల్లీ నుండి ఇక్కడ గల చంచలగూడ జైలుకు నవంబరు 4 వ తేదీన తీసుకువచ్చారు

ఉస్మానియా ప్రభుత్వఆస్పత్రిలో వైద్య పరీక్ష అనంతరం శ్రీ తేజను జైలుకు తీసుకువెళ్ళారు

మూడు సంవత్సరాల శిక్ష పూర్తి అయి వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో శ్రీ తేజ విడుదలవుతారు.

తిరుచునాపల్లిలో ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

తిరుచునాపల్లి నవంబరు 7

మరో ఇద్దరు స్మగ్లర్లను మీసా క్రింద గత మంగళవారం అరెస్టుచేశారు

ఇంతవరకు తిరుచునాపల్లిలో 7 గురిని మీసా క్రింద అరెస్టు చేశారు

విజ్ఞప్తి

వ్యాపారస్తులకు, ట్రాన్స్‌పోర్టు కంపెనీలకు, లారీ సప్లైదారులకు, లారీ వర్కర్లకు - లారీ యజమానులకు—

ది కృష్ణాజిల్లా లారీ ఓనర్సు అసోసియేషను, రాష్ట్ర అసోసియేషను నిర్ణయానుసారము ది 5-11-74 నుండి కిరాయి రేట్లను అమలు పరచడమైనది, కావున మాతో అందరు సహకరించ వలసినదిగా కోరుచున్నాము.

రేట్ల పట్టిక మీకు అందక పోయినచో అసోసియేషన్ ఆఫీసులో తీసుకొనవలయును

ఇట్లు,
ది కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్,
లారీ స్టాండు - విజయవాడ-1
ఫోన్ నెం 77742

“సర్వోదయ బాంబు”



కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం
శాంతియుతంగానే మా విప్లవం సాగిస్తున్నాం.

శ్రీ జయప్రకాశ్ నారాయణ పిలుపుయిచ్చిన “బీహార్ బంద్”!! పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపై బాంబుదాడి, రైల్వే టెలికమ్యూనికేషన్ల విధ్వంసంతో “శాంతియుతంగా” జరిగింది

సాగర్ కాల్వలకు నీళ్ళు ఏప్రిల్ 15 వరకు ఇవ్వాలి

పరస్పరవిరుద్ధ ప్రకటనలపై శ్రీమందపాటి నాగిరెడ్డివిజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 7

నాగార్జునసాగర్ కాల్వలకు ఏప్రిల్ 15 వ తేదీవరకు నీళ్లు వదలాలని లేకున్న రైతులు రెండవ కారు పండించలేరని గుంటూరు జిల్లా రైతుసంఘ అధ్యక్షులు గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

శ్రీ నాగిరెడ్డి తమ ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగా తెలియ చేశారు

6 11 74 తేదీ వెలువడిన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు నాగార్జున సాగర్ కుడి ఎడమ కాల్వలకు ఫిబ్రవరి ఆఖరువరకు నీళ్ళు ఇస్తున్నట్లు 1 80 లక్షల ఎకరాలలో రెండవకారు వరిపంట పండించుటకు 80 వేల ఎకరాలలో వాణిజ్య పంటలు పండించుటకు రైతులు ఈ నీటిని వినియోగించుకొనవలెనని కోరారు

అక్టోబరు 14వ తేదీన నర్సరావుపేటలో గుంటూరుజిల్లా కలెక్టరు సమక్షంలో జరిగిన అధికార్లు, అనధికార్లు రైతుల సమావేశంలో ప్రభుత్వ అధికార్లు ఏప్రిల్ 15వ తేదీ వరకు నీళ్ళు యిస్తామని వాగ్దానం చేశారు

ఫిబ్రవరి 15 వ తేదీ వరకు మాత్రమే నాగార్జున సాగర్ కుడి ఎడమ కాల్వలకు నీరు ఇస్తే రెండవ కారు వరికాని, వేరుశెనగ వంటి వ్యాపారపంటలు కాని రైతులు పండించటం అసాధ్యం ఎందువలన అనగా నాగార్జున సాగర్‌కు యీసంవత్సరం నీళ్ళు జూలై 20 వ తేదీన విడుదల చేశారు

రైతులు నార్లు పోసుకొని సెప్టెంబరు 15 వ తేదీ వరకు నాట్లు వేస్తూనే వున్నారు అందువలన మొదటికారు వరిపంట డిసెంబరు 15 లేక 30 తేదీలకుగాని నూర్పిడిలు పూర్తికావు తిరిగి నాట్లు జనవరి ఆఖరుకు గాని పూర్తికావు ఇట్టి స్థితిలో అధికార్లు ఫిబ్రవరి 15 వరకు నీళ్ళుఇచ్చి వరిపండించ మనటం హాస్యాస్పద మవుతుంది

అట్లే వేరుసెనగ నాలుగు నెలలపంట నవంబరు ఆఖరుకు వేసినప్పటికి వేరుసెనగ పీకటానికిముందు ఒకసారి నీళ్ళు పెట్టవలసి వుంటుంది అందువలన ఏప్రిల్ 15 వరకు నీళ్ళు ఇస్తేనేకాని ఈ పంట పండించలేరు.

ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను గమనంలో వుంచుకొని, నర్సరావుపేటలో అధికార్లు అనధికార్లు రైతులు అంగీకారమునకు వచ్చినట్లు ఏప్రిల్ 15 వ తేదీ వరకు నాగార్జునసాగర్, అన్ని బ్లాకులకు నీరు ఇస్తున్నట్లు వెంటనే ప్రకటించాలని కోరుతున్నాను

రాష్ట్రంలో టెలి కమ్యూనికేషన్ల అభివృద్ధికి పథకాలు

కేంద్ర మంత్రి శ్రీ యస్. డి. శర్మ వివరణ

మద్రాసు- హైద్రాబాద్ డైరెక్టు డయలింగ్‌కు ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 7

ఆంధ్రప్రదేశ్‌లో టెలి కమ్యూనికేషన్ల అభివృద్ధికి అనేక అభివృద్ధి ప్రణాళికలను రూపొందించినట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ నేడిక్కడ పత్రికా గోష్టిలో తెలియచేశారు

అంతకుముందు కేంద్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హైద్రాబాద్ మద్రాసుల మధ్య డైరెక్టు డైలింగ్ పద్ధతిని మద్రాసు గవర్నర్ శ్రీ కె కె షాకు రింగ్ చేయటం ద్వారా ప్రారంభించారు ఈ సభకు శ్రీ శర్మ అధ్యక్షత వహించారు

టెలి కమ్యూనికేషన్ పరికరాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయటం జరుగుతుందని దానిపై నిపుణులు స్థల ఎంపికను అధ్యయనం చేస్తున్నారని అన్నారు

పోస్టు కార్డులపై వ్యాపార ప్రకటనలు ముద్రించే విషయం పరిశీలనలో వున్నదన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ప్రణాళిక లను ప్రస్తావిస్తూ బొంబాయిలో డైరెక్టు డైలింగ్ 1975 మార్చిలో ప్రారంభించటం జరుగుతుందని, అలాగే హైద్రాబాద్ నుండి గుంటూరు బెంగుళూరు, నాగపూర్‌లకు డైరెక్టు డైలింగ్‌ను 1975 - 76 లో ప్రవేశ పెట్టటం జరుగుతుందన్నారు 1977 నాటికి ఢిల్లీలో డైరెక్టు డైలింగ్ ఏర్పాటవుతుం దన్నారు

ఐదవ ప్రణాళికా కాలంలో రాజమండ్రి, నెల్లూరు, వరంగల్, ఏలూరు, విజయనగరం, కర్నూలు నిజామాబాద్, తెనాలిలలో ఆటోమాటిక్ ఎక్స్ఛేంజిలను రాజమండ్రి అదోని, కాకినాడలలో టెలెక్స్ ఎక్స్ఛేంజ్ లను ఏర్పాటు చేయటం జరుగుతుంది మరి కొన్ని పట్టణాలకు నోడిలేసర్వీసును విస్తృతం చేయటం జరుగుతుంది. రాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలమధ్య యస్ టి డి ని ప్రవేశ పెట్టటం జరుగుతుంది

ప్రస్తుత డయలింగ్ పద్ధతి స్థానే రానున్న రెండు సంవత్సరాలలో పుష్ బటన్ టెలిఫోన్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుం దన్నారు

పొరపాటుగా డయలింగ్ చేయటాన్ని ఈ కొత్తపద్ధతి నివారిస్తుందన్నారు

శాసనసభ రద్దు పరిష్కారం కాదు

హైద్రాబాద్‌లో బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైద్రాబాద్, నవంబరు 7

బీహార్ ఎదుర్కొంటున్న సమస్య లకు శాసనసభ రద్దు పరిష్కారం కాదని కేంద్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు

ఇక్కడకు వచ్చిన వెంటనే విలేకరులతో మాట్లాడుతూ 1967 తర్వాత బీహార్‌లో నాలుగుసార్లు ఎన్నికలు జరిగాయని, దాని వల్ల సమస్యలేమీ పరిష్కారంకాలేదన్నారు

గుజరాత్ శాసనసభ రద్దు చేయటాన్ని విలేకరులు దృష్టికి తీసుకురాగా అవిధంగా ఒకదానితో మరొకదానిని పోల్చటం తప్పు అన్నారు

బీహార్‌లో ప్రభుత్వానికి మెజారిటీ శాసన సభ్యుల తోడ్పాటుతోపాటు పరిపాలన సంఘీభావం పోలేదన్నారు ప్రజలుఎన్నుకొన్న శాసనసభను తమ యిష్టం వచ్చినట్లు రద్దు చేయరాదన్నారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు వచ్చిన సందర్భంగా విమానాశ్రయంలో ఆయనకు పెద్ద యెత్తున కాంగ్రెసు వాదులు స్వాగతం చెప్పారు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పి సి సి అధ్యక్షులు శ్రీ వి వెంకటనారాయణ తదితరులు హోంమంత్రికి స్వాగతం చెప్పారు అనేకమంది మంత్రులు, లెజిస్లేటర్లు అభిమానాలు పూలదండలను వేశారు

దేశ బహుళ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీహారు సమస్యను పరిష్కరించుటకు తన వ్యక్తిత్వాన్ని ఉపయోగించవలసిందిగా శ్రీ జయప్రకాశ్‌ను శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు

జయప్రకాశ్‌కు ఆ ఉద్యమంలో పాత్ర వుండటంచే భావోద్రేకాలను రెచ్చగొట్టేదిగా మారిందని ఆయన అన్నారు

బీహార్‌పరిస్థితిని గుజరాత్‌తో పోల్చకూడదని, గుజరాత్‌లో మెజారిటీ శాసన సభ్యులు రాజీనామా చేయడం శాంతి భద్రతలకు భంగం వాటిల్లడం జరిగిందని అన్నారు

ఒకచోట పరిస్థితిని మరొచోట పరిస్థితిని సమానంగా చూడకూడదని, వాస్తవాలను బట్టి ఆయా పరిస్థితులను నిర్ణయించాలని అన్నారు

1971 లో ఆంధ్రప్రదేశ్‌లో వేర్పాటు ఉద్యమ సందర్భంగా మెజారిటీ కాంగ్రెస్ లెజిస్లేటర్లు రాజీనామా ఇవ్వడాన్ని ఒక విలేకరి ఆయన దృష్టికి తేగా ఉద్యమ ప్రోత్సాహంతోనా భావోద్రేకంతోనా పరిస్థితిపై విసుగెత్తి రాజీనామాలు ఇచ్చారా అన్న అంశాలను పరిశీలించాలని, అయితే ఆతరువాత పరిస్థితి రాజీనామాల విషయం బాధ పట్టు పెట్టకపోవడం తెలుస్తూనే వుంది అని నవ్వుతూ వ్యాఖ్యానించారు

ఇటీవల ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చొరవ తీసుకొని జయప్రకాశ్‌తో చర్చలు జరిపారని, అయితే ఆ చర్చలు ఫలితాన్ని ఇవ్వలేదని ఆయన అన్నారు చర్చలకు ప్రభుత్వానికి ప్రతిష్ట అడ్డం రాబోదని అన్నారు

ఎన్నికల చట్టం సంస్కరణలకు సంబంధించిన విమర్శలు అస్పష్టంగా వున్నా

(మిగతా 3 వ పేజీలో)

ప్రతిపక్షాలతో త్వరలో చర్చలు

ఎన్నికల సంస్కరణలపై

న్యూఢిల్లీ, నవంబరు 7

ఎన్నికల సంస్కరణలపై చర్చించేందుకు ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే తలపెట్టున్నారు

ఈ సమావేశంలో ఎన్నికల వ్యయం తగ్గింపు సమస్యపై కూడ చర్చించటం జరుగుతుంది

పార్లమెంట్ సంప్రదింపుల కమిటీ సమావేశంలో శ్రీ గోఖలే యీ విషయాన్ని తెలిపారు.

దీపావళి పండుగ సందర్భంగా

“కోప్ ఫాబ్రిక్స్”

చేనేత వస్త్రాల చిల్లర అమ్మకంపై

10% స్పెషల్ రిబేటు

నవంబరు 8, 9, 11, 12 తేదీలు అనగా నాలుగు రోజులలో మాత్రమే

మా అన్ని విక్రయశాలలలో యీ తగ్గింపు యివ్వబడును

అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో పై తేదీలలో చేనేత వస్త్రాల చిల్లర అమ్మకంపై ప్రభుత్వమువారి 5% రిబేటు (తగ్గింపు) మాత్రమే యివ్వబడును

జి సూర్యం,
బిజినెస్ మేనేజరు

సి వి గోపాలకృష్ణ
జాయింట్ రిజిస్ట్రార్/పర్సన్-ఇన్-ఛార్జ్

ఆంధ్ర చేనేత సహకారసంఘం లిమిటెడ్,
విజయవాడ - 3

ఆంధ్ర ప్రేక్షక మహాశయుల మన్ననలనందుకొని దిగ్విజయయాత్ర సాగిస్తున్న మేటి చిత్రం
రవిచిత్ర ఫిలిమ్స్
నిప్పులాంటి మనిషి
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: వై.వి.రావ్
దర్శకత్వం: యస్.డి.లాల్
స్నేహమే నా జీవితం ❖ ఏమి చేయాలన్నా చేస్తాను
స్నేహమేరా శాశ్వతం ❖ కోరితే ప్రాణమైనా యిస్తాను
3 వ వారం
NAVRANG

విశాలాంధ్ర

1974 నవంబరు 8 శుక్రవారం

సర్వోదయంకాదు-సర్వనాశనం!

తన ఉద్యమం శాంతియుతంగా జరుగుతూంటే దానిని నిర్దాక్షిణ్యంగా ఘాతుకంగా, అణచివేస్తున్నారంటూ శ్రీమాన్ జయప్రకాశ్ నారాయణ బుడిబుడి దుఃఖాలు పోతూ కన్నీరు ఒలకబోసున్నారు పాపం! ఆయన నవంబరు 4 వ తేదీన తల పెట్టిన పాట్నా ఘెరావ్ కాస్తా తుస్సుమంది

దానితో నవంబరు 5న పాట్నాబంద్, నవంబరు 6న బీహార్ బంద్ పేరుతో ఈ సర్వోదయ నాయకుని అహింసాయుత "సైన్యం" రంగంలోకి దిగింది బీహారు రాష్ట్రమంతటా పెద్ద ఎత్తున విద్రోహ చర్యలు, విధ్వంసకాండలు ప్రారంభమయ్యాయి రైలుపట్టాలు పీకడం రైలు యింజన్లను విధ్వంసం చేయడం, టెలీ-కమ్యూనికేషన్లను నాశనం చేయడం ప్లాను ప్రకారం సాగించారు. పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంపై బాంబులు విసిరారు. తర్ఫీదు పొందిన దళాలను యిందుకు వినియోగించుతున్నారు

రాష్ట్రంలో పలుచోట్ల కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌ల అధ్వర్యాన జరుపబడుతున్న బహిరంగ సభలను భగ్నం చేయడానికి జయప్రకాశ్ అనుచరులు తెగబడ్డారు. సభలపై దాడులు చేయడం, రాళ్ళు, టపాకాయలు బాంబులు విసరడం విచ్చలవిడిగా సాగించారు.

ఇవన్నీ ఘాతుకచర్యలు కాదు! హింసాయుతచర్యలు కాదు. దౌర్జన్యకాండ అంతకంటే కాదు శాంతియుతంగా, అహింసాయుతంగా జరిగిన "సర్వోదయ చర్యలు" మాత్రమే! అందుకు ఎవరూ ఎట్టి అడ్డుచెప్పరాదు ప్రతిఘటన చేయరాదు చేస్తే అది "హింస", అది "దౌర్జన్యం", అది "ఘాతుకం" అయిపోతుంది!

జయప్రకాశ్ ఆయన అనుచరులు మాత్రమే ప్రదర్శనలు సభలు జరుపుకోడానికి హక్కుంది మిగిలిన ఎవరూ జరుపుకోడానికి హక్కులేదు అట్టి పౌరసత్వ హక్కులను ఈ సర్వోదయ మహానాయకులు యివ్వరు. అది వారి యిష్టాయిష్టాలు మాత్రమే

జయప్రకాశ్ నారాయణ్ గారు రేపు అమలుజరుపబోయే "పార్టీ రహిత ప్రజాస్వామ్యం", రేపు స్థాపించబోయే "ప్రత్యామ్నాయ ప్రభుత్వం" రుచి ఎల్లా ఉంటుందో ముందుగానే మచ్చుకి చూపిస్తున్నారు!

అనగా సర్వోదయం మాటున శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు బీహారులో తలపెట్టింది ప్రజలకుగల కనీస ప్రజాతంత్ర హక్కుల సర్వనాశనం మాత్రమే! విన్నున్న చెప్పిందే వేదం ప్రజలెన్నుకున్న శాసనసభ చెల్లదు!

అందుకు సాక్ష్యం, ఆయన ఇంతవరకు చేస్తున్న బూటకపు ప్రకటనలు, చెప్పిన ధర్మపన్నాలు మాత్రమే కాదు ఆయన, ఆయన వెనుకగల భూస్వామ్య, ధనాఢ్య, స్వార్థపర వర్గాలు, వారి డబ్బుసంచులు వారి వెనుకగల పచ్చి అభివృద్ధి నిరోధక శక్తులు నడుపుతున్న ప్రతీఘాత విప్లవ చర్యలు కళ్ళెదురుగా బీహారు ప్రజల ముందున్నాయి దేశ ప్రజలందరి ముందున్నాయి

సర్వోదయం ముసుగులో ఆయన సాగించదలచిన సర్వనాశనానికి బీహారు ప్రజలు సముచిత రీతిని అతి త్వరలోనే తగు సమాధానం యిస్తారనడంలో సందేహంలేదు.

విజయా స్పిన్నింగ్ మిల్లు కార్మికుల నిరశనం

వేజ్ కమిటీ సూత్రాల అమలుకై

విజయవాడ నవంబరు 6

టెక్స్‌టైల్ వేజ్ కమిటీ రూపొందించిన మార్గదర్శక సూత్రాల ప్రాతిపదికపైన, పరిసర ప్రాంతాలలో కుదిరిన ఒప్పందాల ప్రాతిపదికపైన ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ నేటి ఉదయం విజయా స్పిన్నింగ్ మిల్లు కార్మికులు దశలవారీ నిరాహార దీక్షలను ప్రారంభించారు

విజయా స్పిన్నింగ్ మిల్లు విజయవాడకు సమీపంలోని గంగూరువద్ద వున్నది ఈ మిల్లు చైర్మన్ శ్రీ ఉప్పుగంటి బాలవీరరామయ్య ఈ మిల్లులోని రెండు యూనియన్లకు చెందిన కార్మికులు ఐక్యమై తమ డిమాండ సాధనకు పోరాడుతున్నారు

నిరాహార దీక్షల కార్యక్రమానికి ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కంకర్ల పూర్ణచంద్రరావు ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రములో ఉన్న మిల్లు లన్నింటిలోకి తక్కువ వేతనాలు పొందుతున్న కార్మికులు వీరేనని కరవేగంతో ధరలు పెరుగుతున్నతరుణంలో వేతనాలు పెంచాల్సిన అవసరాన్ని మేనేజిమెంటు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు

తాలూక కార్యాచరణ కమిటీ కన్వీనరు శ్రీ తాతినేని కొండయ్య, కార్మికులు ఎంతో ఓపికతో గత 10 నెలలుగా సమస్యను పరిష్కరించడానికి కృషిచేసిన అనంతరం గత్యంతరంలేక ఇప్పుడు ఆందోళనా కార్యక్రమానికి దిగవలసి వచ్చిందని వివరించారు.

నేడు మొదటి దశం నిరాహారదీక్షలో శ్రీయుతులు కె. మల్లికార్జునరావు ఓ. నాగభూషణం, యన్ వి నారాయణ, ఎ. సత్యనారాయణ, ఏ. నరసింహారావు, యం. సత్యనారాయణ, టి వీరాస్వామి ఎ ఎల్ కాంతారావు, కె పాపారావు టి పొందిశివరావు, కె రామారావు వి శివశంకరరావు వి శివరామప్రసాద్, వి హెచ్ రామమోహనరావులు పాల్గొన్నారు

ఈ నిరాహారదీక్షల కార్యక్రమం ఈ నెం 11 వ తేదీ వరకు జరుగుతుంది (వి. వి.)

సోషలిస్టుపార్టీకి రాజీనామా

ఇండోరు, నవంబరు 6

సోషలిస్టుపార్టీ నుండి 6 గురు సభ్యులు రాజీనామాచేసి భారతీయ లోక్‌దళ్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు

రాజీనామా చేసినవారిలో సోషలిస్టుపార్టీ నగరశాఖ అధ్యక్షులు, శ్రీ హేమరాజ్ శ్రీవాత్సవ మాజీ శాసన సభ్యులు శ్రీ కళ్యాణ్ జైన్, శ్రీ రతన్ పటోడితో సహా ప్రముఖనాయకులున్నారు.

వారొక ప్రకటనలో మహాత్మా గాంధీ రామమనోహర లోహియా ఆశయాల ప్రాతిపదికగా ఏర్పడిన దళ్‌లో ఎక్కువ మంది చేరాలని విజ్ఞప్తి చేశారు.

దొంగ సర్టిఫికెట్లతో మోసానికి యత్నం

విశాఖపట్నం, నవంబర్ 6

విశాఖపట్నంజిల్లా షెడ్యూలు తెగలకు చెందినవారుగా 6 గురు అభ్యర్థులు దొంగ సర్టిఫికెట్లను శ్రీకాకుళంజిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసర్ ముందు దాఖలు చేశారు

అవి దొంగ సర్టిఫికెట్లని గుర్తించగానే వారు పారిపోయారు

ఈ విషయాన్ని పోలీసుల దర్యాప్తుకు ఒప్పగించబడింది.

చిలీ రాజకీయఖైదీల విడుదలకై డిమాండ్

ఐ రా స, నవంబరు 7

చిలీలో రాజకీయ ఖైదీలందరినీ విడిచిపెట్టవలసిందిగా కోరుతూ ఐ రా స జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది తీర్మానానికి అనుకూలంగా 90 ఓట్లు, వ్యతిరేకంగా 8 ఓట్లు వచ్చాయి 26 మంది గైరుహాజరయారు

చిలీలో ప్రాథమిక మానవ హక్కులను ప్రాథమిక స్వేచ్ఛలను ఉల్లంఘిస్తున్నందుకు ఆ తీర్మానంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేయబడింది రాజకీయ ఖైదీలను చిత్రహింసలకు గురిచేస్తున్నందుకు సమావేశం తీవ్రంగా ఖండించింది తీర్మానాన్ని ఐరాస సోషల్ కమిటీ సిఫార్సు చేసింది

ఎటువంటి ఆరోపణలులేకుండా డిటైన్ చెయ్యబడిన, శిక్ష విధించబడిన వ్యక్తు లందరిని కేవలం రాజకీయ కారణాలపై అరెస్టుచేయబడిన వారందరిని విడుదల చెయ్యవలసిందిగా ఆ తీర్మానంలో చిలీ అధికారులకు విజ్ఞప్తి చేశారు

శ్రీడాంగేకు ఇజ్రాయెల్ కమ్యూనిస్టు పార్టీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 6

ఇజ్రాయల్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మెయిర్ విల్నర్ భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ డాంగేకు ఆయన 75వ జన్మదినోత్సవ సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతూ అక్టోబరు 25 వ తేదీన ఒక లేఖ వ్రాశారు

భారత కమ్యూనిస్టుపార్టీకి అగ్రశ్రేణిలో నిలబడి భారత కార్మిక వర్గంకోసం సామాజిక విమోచన కోసం దశాబ్దాలుగా, మీరు ధైర్యోపేతంగా పోరాడారు మార్క్సిజం, లెనినిజం శ్రామికవర్గ అంతర్జాతీయత ప్రాతిపదికగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను పటిష్టం చేయటంకోసం మీరు చేసిన ఘనమైన కృషికి మేము ఎంతగానో విలువ యిస్తున్నాం

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, మన ఉభయ పార్టీలను ఐక్యపరచే శాంతి జాతీయ స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం, సోషలిజం ప్రయోజనాల కోసం ఇంకా అనేక సంవత్సరాల కాలం విప్లవ పోరాటం సాగించాలనీ, ఆయురారోగ్యాలతో మీరు వర్థిల్లాలనీ శుభాకాంక్షలను అందజేయడంలో ఇజ్రాయెల్ కమ్యూనిస్టులమైన మేముయీసందర్భంలో ఎంతో సంతోషపడుతున్నాం అని వారు ఆ లేఖలో తెలిపారు.

చోగ్యాల్ విషయంలో ఓర్పు వహించాలి

దోర్జీకి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 6

చోగ్యాల్ భవిష్యత్‌పై తొందరపడి ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వం సిక్కిం ప్రధాని దోర్జీకి నేడు సలహా యిచ్చింది

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో ఈరోజు సాయంత్రం గంటసేపు చర్చలు జరిపిన అనంతరం దోర్జీ పత్రికలవారికి ఈ విషయం చెప్పారు

చోగ్యాల్ కల్పిస్తున్న చిక్కులను చర్చల సందర్భంగా ప్రధాని గాంధీకి తెలిపానని దోర్జీ అన్నారు

సిక్కింలోని ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల ప్రధాని శ్రీమతి గాంధీ చాలా సానుభూతితో వున్నారని ఆయన అన్నారు

సిక్కిం సమస్యను అంతర్జాతీయ సమస్య చేయటానికి చోగ్యాల్ చేసిన ప్రయత్నాలను దోర్జీ ప్రధానికి వివరించారు

సిక్కిం సమస్య చైనా ప్రయోజనాలతో ముడిపడివున్నదని చెపుతూ చోగ్యాల్ భారత్‌ను బెదిరించ జూస్తున్నాడని ఆయన అన్నారు

అక్కడ జరుగుతున్న విషయాలను భారత ప్రభుత్వానికి వివరించాను అవసరమని భావించినచో చర్యలు తీసుకోవలసిన బాధ్యతభారత్‌పై వున్నదని అయనఅన్నారు

సిక్కింలో ద్వంద్వ పాలన సాగుతున్నది దీనిని తన ప్రభుత్వం సాగనివ్వదని దోర్జీ అన్నారు

సిక్కింలో 1947 లో జమీందారీ విధానం రద్దు అయినప్పటికీ సిక్కింలో సగం భూమి చోగ్యాల్ అతని కుటుంబం క్రింద వున్నదని ఆయన అన్నారు

చోగ్యాల్‌కు 20 వేల ఎకరాలకు పైగా ప్రైవేటు ఆస్తి వున్నదని, దాదాపు 1500 ఎకరాల వ్యవసాయక్షేత్ర మున్నదని దోర్జీ అన్నారు.

వెనిజులా కమ్యూనిసుపార్టీ మహాసభకు సందేశం

భారత కమ్యూనిస్టుపార్టీచే

న్యూఢిల్లీ, నవంబరు 6

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు వెనిజులా కమ్యూనిస్టుపార్టీ ఐదవ మహాసభకు ఈ దిగువ సందేశం పంపారు

"అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రలను మితవాద శక్తుల విఘ్నాలను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత కమ్యూనిస్టు పార్టీ అతి భీషణమైన పోరాటాలలో నేడు నిమగ్నమై ఉన్నది విదేశీ గుత్తాధిపతులకు మల్టీ నేషనల్ కార్పొరేషన్లకు అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా మీరు జరిపే పోరాటాలలో అనేకవిజయాలు సాధించాలని ఆశిస్తున్నాం"

అట్లాంటిక్ కూటమిపై ఐ రా స ఖండన

ఐ రా స నవంబరు 6

దక్షిణాఫ్రికాకు సహాయం అందచేస్తున్నందుకు అట్లాంటిక్ కూటమి దేశాలను ఐ రా స జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఖండించింది

తీర్మానానికి అనుకూలంగా 119 ఓట్లు రాగా, 10 మంది సభ నుండి గైరుహాజరయ్యారు మానవహక్కులపై ఆమోదించిన తీర్మానంలో భాగంగానే యీ తీర్మానాన్ని కూడా ఆమోదించారు

దాంపత్య జీవితం సాఫీగా సాగాలంటే..

న్యూఢిల్లీ, నవంబరు 6

భార్యాభర్తలు ఒకే రకమైన లక్షణాలు కలిగివుంటే దాంపత్యం సాఫీగా సాగదు వారి జీవితమంతా చిటపటలమయమేనని యిక్కడ జరిగిన అఖిల భారత వైద్య శరీర శాస్త్ర సదస్సులో కాన్పూరుకు చెందిన డాక్టరు యస్ బి సింగ్ అన్నారు

అంటే భార్యాభర్తల లక్షణాలు పరస్పర విరుద్ధంగా వుంటే జీవితం హాయిగా సాగుతుంది భర్త మెతకగా వుంటే, భార్య గయ్యాళి లేదా భర్త పెడసరి అయితే భార్య అమాయకురాలిగా వుండాలి ఇద్దరూ ఒకే కోవకు చెందినవారైతే రామరావణ యుద్ధాలు తప్పవు

భార్య అనుమానాస్పదురాలైతే భర్త విశ్వాసపాత్రుడు ఒకరు అమితంగా ఖర్చు పెట్టే వారైతే మరొకరు మితంగా ఖర్చు పెట్టేవారు ఇంకా, విధేయం, చాకచక్యం, అవమానపరచే ధోరణి తదితర ఒకే విధమైన లక్షణాలు భార్యాభర్తల్లో వుండరాదు

పరస్పర విరుద్ధ లక్షణాలుగల 20 జంటలు ఒకే విధమైన లక్షణాలుగల మరో 20 జంటల వైవాహిక జీవితాన్ని డాక్టర్ సింగ్ పరిశీలించి పై నిర్ధారణకు వచ్చారు.

మధ్యప్రదేశ్‌లో త్వరలో నీటి ఎద్దడి

రాయ్‌పూర్ నవంబరు 6

ఛత్తీస్‌ఘర్, వింధ్యప్రదేశ్ (మధ్యప్రదేశ్) లలో ఈ ఏడాది కరువు దుర్భిక్షం అనంతరం తీవ్రమైన నీటి ఎద్దడి ప్రమాదం రానుంది

రాయ్‌పూర్ దుర్గ్ రాజ్‌నందగామ్ కట్ని సిద్ధి షాడోల్ పట్నాలు త్వరలో మంచినీటి సంక్షోభాన్ని ఎదుర్కొనున్నాయి ఛత్తీస్‌ఘర్‌లోని 4500 గ్రామాలు నీటి ఎద్దడికి గురికానున్నాయి.

కృష్ణాజిల్లాలో టైర్ల పంపిణీ

విజయవాడ, నవంబరు 6

కృష్ణాజిల్లాలో టైర్ల పంపిణీ బాధ్యతను నిర్వహించటానికి డీలర్లు, ఆపరేటర్లు, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన" కృష్ణా జిల్లాటైర్ పంపిణీ కేంద్రం" ఏర్పడింది

ఆర్ టి ఓ. శ్రీ యస్ కేశవపిళ్ళై చైర్మన్‌గా, శ్రీ ఎం. రామచంద్రరావు (నవభారత్ టైర్స్), శ్రీ హర్బన్స్ సింగ్ (బొండాలు ఆటో మొబైల్స్), శ్రీ వి కేశవరావు (జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు), శ్రీ రామినేని సర్వయ్యలు సభ్యులుగా నియమించబడ్డారు శ్రీ ఏ కేశవరావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు శ్రీ రామచంద్రరావుకు పర్మిట్స్‌పై సంతకాలు చేసే అధికారం యిచ్చారు

ఈనెల 4 వ తేదీన కమిటీ సమావేశమయింది దీంతో ప్రతి ఒక్క టైరును పర్మిట్‌పై యివ్వవలసి వుంటుంది 820 920 1020 టైర్లకు యీ పద్ధతి వర్తిస్తుంది

నేడిక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఎ రామచంద్రరావు, శ్రీ కె వి కోటేశ్వరరావులు యీ వివరాలు తెలుపుతూ 825 పైగా టైర్లు డీలర్ల వద్ద పుష్కలంగా వున్నాయన్నారు (వి. వి)

'గుణ్‌కల్' వ్యవసాయ క్షేత్రం కార్మికుల నిరవధిక సమ్మె

హైద్రాబాదు, నవంబరు 7

హైద్రాబాదు జిల్లా ఇబ్రహీంపట్నం తాలూకా గుణ్‌కల్ లోని కేంద్ర వ్యవసాయ క్షేత్రంలో పనిచేయు కార్మికులు 200 మంది నేటి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు

హయాత్‌నగర్ వ్యవసాయ క్షేత్ర కార్మికులు యీనెల 1వ తేదీ నుండి జరుపుతున్న సమ్మెకు మద్దతుగాను దినభత్యం రూ 4 50 పైసలు యివ్వాలని గత 10 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చెయ్యాలన్న కోర్కెలపై సమ్మె చేస్తున్నట్లు సమ్మె పూర్తిగా విజయవంతమైనట్లుగా కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ యస్ ఎ బార్‌రెడ్డి నేటొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్ టి. యు

స్కీము నెం. 53/74

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలు 1964 యొక్క 315 వ నిబంధన)

సమర్థవంతమైన, యుక్తమైన మిత వ్యయముతో కూడుకున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకము తయారుచేయు ప్రయత్నములో వున్నది గాన పబ్లిక్ ప్రయోజనముల కొరకు షెడ్యూలు I లో తెలియపరచినట్లు ఏరియా రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకుగాను కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువ నీయబడిన షెడ్యూలుIIలో తెలియపర్చబడినట్లు రాష్ట్రరవాణాసంస్థ ఒకపథకాన్ని సిద్ధముచేసినది అది పబ్లిక్‌కు తెలియపర్చుటకు మోటారువాహనముల చట్టం 1939 యొక్క 68-సి సెక్షన్‌క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురించబడినది

షెడ్యూలు I

1	సంకల్పించిన స్కీముకుసంబంధించిన ఏరియా లేక రూటు	రాజమండ్రి తుని

షెడ్యూలు II

1	రూటు (బయలుదేరు కేంద్రం, మరియు టెర్మినస్ మరియు మధ్యగల ముఖ్యమైన కేంద్రాలు మరియు రూటు పొడవు)	రాజమండ్రి - తుని (వయా) రాజానగరం, వడిసిలేరు పెద్దాపురం, సామర్లకోట పిఠాపురము, కత్తిపూడి, వెండపూడి, అన్నవరము (108 కి మీ)
2	ఏరియా(బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల స్టేషనులతో రూట్ల పేర్లు మరియు రూటు పొడవు)	—
3	టౌను సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా లేక రెండూనా	మొఫిసిల్ సర్వీస్ - స్టేజి కారేజి
4	పూర్తిగా లేక పాక్షికంగా లేక యితరత్రా యితర వ్యక్తుల మినహాయింపుతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడప తలపెట్టిన గరిష్ఠ, కనిష్ఠ వాహనాల సంఖ్య	ఈ క్రింది నోటులో తెలియజేయబడినది మినహా ప్రతిపాదించబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కల్గిన ఇతర వ్యక్తులందరూ మరియు ప్రతిపాదించబడిన రూటుతో పూర్తిగా కలిసిన లేదా పాక్షికంగా కలిసిన స్టేజి కారేజి పర్మిట్లు ఉన్న వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది బస్‌ల సంఖ్యను నడుపుటకు సంకల్పించబడినది.
	(ఏ) గరిష్ఠ సంఖ్య	16
	(బి) కనిష్ఠ సంఖ్య	4
	(సి) టైపు	సెలూన్
	(డి) కెపాసిటీ	44 60 సీటింగ్ కెపాసిటీ
5	పూర్తిగా లేక పాక్షికంగా లేక యితరత్రా యితర వ్యక్తుల మినహాయింపుతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో ప్రతిపాదించబడిన గరిష్ఠ, కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య	ఈ క్రింది నోట్‌లో తెలియజేయబడినది మినహా ప్రతిపాదించబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు ఉన్న యితర వ్యక్తులందరూ మరియు ప్రతిపాదించబడిన రూట్లతో పూర్తిగా లేక పాక్షికంగా కలిసిన స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులను పూర్తిగా మినహాయించి యీ క్రింది రౌండ్ ట్రిప్‌ల సంఖ్యను నిర్వహించాలని సంకల్పించబడినది గరిష్ఠ సంఖ్య - 30 కనిష్ఠ సంఖ్య - 7
6	ప్రత్యేక సందర్భాలలో సమకూర్చడానికి వీలుగాను సర్వీసు నిర్వహణకు రిజర్వులో వుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య	షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7	వాహనాలకు హవుసింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు కొరకు చేయదలచిన ఏర్పాట్లు	ప్రస్తుతమున్న మరియు నిర్మాణం ఉద్దేశించబడిన ఏ పి. ఎస్ ఆర్ టి సి డిపోలు హవుసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తుంది
8	ప్రయాణీకులసౌకర్యానికి,సౌఖ్యానికి చేయదలచిన ఏర్పాట్లు	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్‌స్టేషన్ మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అదనంగా ముఖ్య ప్రదేశాలలో వేసవిలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినవి.
9	రూటులో సర్వీసులకు సంబంధించి టైంటేబుల్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్టాండులు మరియు హోట్లలకు చేయదలచిన ఏర్పాట్లు	బస్‌స్టేషన్ నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలలోను టైంటేబుల్‌బోర్డులు ప్రదర్శించబడతాయి
10	ప్రయాణీకులకు అదనంగా సామగ్రిని తీసుకువెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా?	ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తా పత్రికలు పార్శిల్సు వ్యక్తుల వెంటరాని పార్శిల్సు మరియు పోస్టల్, మెయిలు సంచులు అనుమతించబడతాయి
11	రాష్ట్ర రవాణాసంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా	—

(సం) అజిత్‌సింగ్,

స్టేషన్: ముషీరాబాద్ హోదా: జనరల్ మేనేజర్
హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
తేదీ 30-10-74 (రాష్ట్ర రవాణాసంస్థ)

ఈ స్కీము క్రిందివారికి వర్తించదు.

1. ఇతర రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సంస్థలు
2. టౌన్ సర్వీస్ రూట్లలో ఇపుడు స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులు
3. ప్రతిపాదించబడిన రూటుతో 8 కిలోమీటర్లు కంటే ఎక్కువ కలవని టౌన్ సర్వీసు రూట్లకు హ్యూటర్ స్టేజి కారేజి పర్మిట్లున్నవారు
4. ప్రతిపాదించబడిన రూటుమీద పాక్షికంగా కలిసే రూటు లేక రూటులకు స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం - ఎస్ టి యు.

స్కీమ్ నెం. 54/74

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలు 1964 యొక్క 315 వ నిబంధన)

సమర్థవంతమైన యుక్తమైన మిత వ్యయముతో కూడుకున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకము తయారుచేయు ప్రయత్నములో వున్నది గాన పబ్లిక్ ప్రయోజనముల కొరకు షెడ్యూలు I లో తెలియపరిచినట్లు ఏరియా రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకుగాను కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువనీయబడిన షెడ్యూలు II లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని సిద్ధముచేసినది అది పబ్లిక్‌కు తెలియపర్చుటకు మోటారు వాహనముల చట్టం 1939 యొక్క 68-సి సెక్షన్‌క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురించబడినది

షెడ్యూల్ I

1	సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు	రాజమండ్రి జగ్గంపేట.

షెడ్యూల్ II

	రూటు (బయలుదేరు కేంద్రము మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైనస్టేషన్‌లతోమరియు రూటు పొడవు)	రాజమండ్రి - జగ్గంపేట (వయా) రాజానగరం, రాజంపేట (40 కి మీ)
2	ఏరియా (స్టార్టింగ్ పాయింట్లు, టెర్మినస్, మధ్యగల స్టేషన్లతో రూటుల పేర్లు, రూటు పొడవు)	
3	టౌను సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా లేక రెండూనా	మొఫిసిల్ సర్వీస్ స్టేజి కారేజి.
4	పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరత్రా వ్యక్తులనందర్నీ మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడుప తలపెట్టిన వెహికల్స్ గరిష్ట కనిష్ట సంఖ్య	ప్రతిపాదించబడిన రూటుమీద స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులను మరియు ప్రతిపాదించబడిన రూటుమీద పాక్షికంగా లేక పూర్తిగా కలిసిన స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులను పూర్తిగా మినహాయించి, క్రింది నోట్‌లో నిర్దేశించబడిన మినహాయింపులకు లోబడి ఈ క్రింది సంఖ్యలో బస్‌లు నడుప తలపెట్టబడినది.
	(ఏ) గరిష్ఠ సంఖ్య	4
	(బి) కనిష్ఠ సంఖ్య	1
	(సి) టైపు	సెలూన్
	(డి) కెపాసిటీ	44 60 సీటింగ్ కెపాసిటీ
5	పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరత్రా ఇతరవ్యక్తులందర్నీ మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోనూ నడుప తలపెట్టిన గరిష్ట కనిష్టట్రిప్పుల సంఖ్య	ప్రతిపాదించబడిన రూటుమీద స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులను మరియు ప్రతిపాదించబడిన రూటుమీద పాక్షికంగా లేక పూర్తిగా కలిసిన స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది నోట్‌లో నిర్దేశించబడిన మినహాయింపులకు లోబడి ఈ క్రింది రౌండ్ ట్రిప్పులు నిర్వహించ తలపెట్టబడినది. గరిష్ట నెంబరు 20 కనిష్ట నెంబరు 5
6	ప్రత్యేక సందర్భాలలో సమకూర్చడానికి వీలుగాను సర్వీసు నిర్వహణకు రిజర్వులో వుంచ సంకల్పించబడిన వెహికల్స్ సంఖ్య	షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును
7	వాహనాలకు హవుసింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు చేయదలచిన ఏర్పాట్లు	ప్రస్తుతం వున్న మరియు నిర్మాణం ఉద్దేశించబడిన ఎ పి ఎస్ ఆర్ టి సి. డిపోలు హవుసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తుంది
8	ప్రయాణీకుల సౌకర్యానికి,సౌఖ్యానికి చేయదలచిన ఏర్పాట్లు	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్‌లు మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అదనంగా ముఖ్య ప్రదేశాలలో వేసవిలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినవి.
9	రూటులో సర్వీసులకు సంబంధించి టైమ్‌టేబుల్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్టాండులు మరియు హోటళ్లకు చేయబడిన ఏర్పాట్లు	బస్ స్టేషనులు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలలోను టైమ్ టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి
10	ప్రయాణీకులకు అదనంగా సామగ్రిని తీసుకువెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా?	ప్రయాణీకులకు, మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికల పార్శిల్సు వ్యక్తుల వెంటరాని పార్శిల్సు మరియు పోస్టర్, మెయిలు సంచులు అనుమతించబడతాయి
11	రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా,	...

(సం) అజిత్ సింగ్,

స్టేషన్: ముషీరాబాద్ హోదా: జనరల్ మేనేజరు,
హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్
తేదీ 30 10 74 (రాష్ట్ర రవాణా సంస్థ).

నోట్: ఈ స్కీము క్రిందివాటికి వర్తించదు

1. ఇతర రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సంస్థలు.
2. టౌన్ సర్వీసు రూట్లలో ఇపుడు స్టేజి కారేజి పర్మిట్లు ఉన్నవారు.
3. ప్రతిపాదించబడిన రూటుకు 8 కిలోమీటర్లు దాటకుండా కలిసిన టౌన్ సర్వీస్ రూట్సుయొక్క హ్యూటర్ స్టేజి కారేజి పర్మిట్లున్నవారు
4. ప్రతిపాదించబడిన రూటుకు పాక్షికంగా కలిసే రూటు లేక రూటులకు స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులు అయితే అలాంటి రూటు లేక రూటులు ప్రతిపాదించబడిన రూటులోని రెండు గమ్యస్థానాలు కలిగి ఉండరాదు
5. ప్రతిపాదించబడిన రూటుకు ఉన్న గమ్యస్థానమే కలిగిన రూటు లేక రూట్లు ప్రతిపాదించబడిన రూటుతో పాక్షికంగా కలిసేట్లు స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులు

అమెరికా పార్లమెంట్ సభలలో డెమొక్రాట్లకు అత్యధిక మెజారిటీ

రిపబ్లికన్లకు గత దశాబ్దంలో లేని ఘోర పరాజయం

వాషింగ్టన్, నవంబరు 6

అమెరికా పార్లమెంటు ఉభయసభల్లో డెమొక్రాటులకుఅత్యధిక మెజారిటీదక్కడంతో ప్రతినిధులసభలో అధ్యక్షుడి వీటో ను అధిగమించే స్థితికి వచ్చింది

రిపబ్లికన్ల ప్రతినిధుల సభలో 44 స్థానాలు సెనెట్ లో 4స్థానాలు 4గవర్నటోరియల్ (జిల్లా) స్థానాలు కోల్పోయారు రిపబ్లికన్లు గత దశాబ్దంలో ఎన్నడూ యింత ఘోర పరాజయం పొందలేదు

రిపబ్లికన్లమాదిరిగానే ఐక్యమైన కేంద్ర నాయకత్వం లేని డెమొక్రాట్లకు ఇపుడు ప్రతినిధుల సభలో మూడింట రెండువంతుల మెజారిటీ ఉంది

ప్రస్తుత 94 వ అమెరికన్ పార్లమెంట్ ప్రతినిధులసభలో 293 మంది డెమొక్రాట్లు, 142 మంది రిపబ్లికన్లు ఉంటారు (గతంలో 248 మంది డెమొక్రాట్లు 187 మంది రిపబ్లికన్లు ఉన్నారు)

సెనెట్ లో ఇకపై 62 మంది డెమొక్రాట్లు 38 మంది రిపబ్లికన్లు ఉంటారు (గతంలో 48 మంది డెమొక్రాట్లు 52 మంది రిపబ్లికన్లు ఉన్నారు)

గవర్నటోరియల్ ఎన్నికలలో కూడా కీలకమైన న్యూయార్క్ కాలిఫోర్నియా రాష్ట్రాలను రిపబ్లికన్ల నుండి డెమొక్రాట్లు కైవశం చేసుకున్నారు

ఎన్నికల్లో అధ్యక్షుడు ఫోర్డ్ సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేశారు. 'పార్లమెంటు నియంతృత్వ' ప్రమాదం ఉందని పదే పదే చెప్పారు కాని ఇప్పుడు 'ప్రజల తీర్పును మన్నించి పార్లమెంటుతో హృదయ పూర్వకంగా సహకరిస్తాను' అన్నారు

రిపబ్లికన్ల పరాజయానికి ప్రధానంగా ద్రవ్యోల్బణం కారణమన్నారు వాటర్ గేట్ ను ఆయన ప్రస్తావించలేదు

అయితే ఫలితాలనుబట్టి వాటర్ గేట్ కుంభకోణంపట్ల నిక్సన్ కు ఫోర్డ్ క్షమాదానంపట్ల ప్రజలు ఆగ్రహించారని స్పష్టమవుతున్నట్లు ఏ పి వార్తాసంస్థ కథనం

ఎన్నికల తంతుపట్ల ప్రజల విముఖత

ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి డబ్బు సంచుల వినియోగం, వాటర్ గేట్ లాంటి కుంభకోణాలతో దొడ్డిదారిన గద్దెల కెక్కడంలాంటి ఘటనలతో విసిగి వేసారిన అమెరికన్ ప్రజలకు ఎన్నికలంటే రోత పుట్టిందని పోలింగ్ స్పష్టం చేస్తోంది కేవలం 40 శాతం ప్రజలే ఓటింగ్ లో పాల్గొన్నారు ఓటర్ల జాబితాలో మొత్తం 14 కోట్ల 60 లక్షల మంది పేర్లు రిజిష్టర్ అయి ఉన్నాయి

ఫోర్డ్ కు చుక్కెదురు

30 రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసిన అధ్యక్షుడు ఫోర్డ్ కు ఈ ఫలితాలు చుక్కెదురని పరిశీలకులు భావిస్తున్నారు నిక్సన్ కు క్షమాదానం ఇచ్చిన తరువాత ఆయన పలుకుబడి విపరీతంగా తగ్గింది

మరో ముఖ్యాంశం ఏమిటంటే కుహనా రాజకీయాలపట్లఆగ్రహావేశాలవల్లనేమో కాలాలను ముందుగానే పసిగట్టిన సీనియర్ రిపబ్లికన్లు ఈసారి రంగంలో దిగకుండా జూనియర్ నాయకులతో పోటీ చేయించారు

న్యూయార్క్ జిల్లా పోటీల్లో హుగ్ కారీ గెలుపొందడంతో 1958 నుండి రిపబ్లికన్లకు ఈ రాష్ట్రంపై ఉన్న గుత్తాధికారం బద్దలయింది 1976 లో అధ్యక్ష పదవికి హుగ్ కారీ పోటీ చేయవచ్చునని పరిశీలకుల ఊహాగానం

స్మగ్లర్లను విడుదల చేస్తున్న హైకోర్టులు

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 6

మీసా చట్టంకింద అరెస్టయిన 8 మందిని విడుదల చేస్తూ ఇటీవల హైకోర్టులిచ్చిన తీర్పులను ప్రభుత్వం పరిశీలించి స్మగ్లర్లపై ఇకముందు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయం యోచించనున్నది

మీసా చట్టం రాజ్యాంగ బద్ధమైనదా కాదా అనే విషయంపై కోర్టులు ఏమి చెప్పలేదు స్మగ్లర్ల నిర్బంధం ఏ ప్రాతిపదికపై చేశారన్న విషయాన్నే చేపట్టాయి అని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణాబ్ కుమార్ ముఖర్జీ నేడిక్కడ పత్రికల వారికి అన్నారు

స్మగ్లర్లను అరెస్టు చేసే విషయంలో అవకతవకలు లేకుండా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని సాధారణ ఆదేశాలు పంపడం జరిగిందన్నారు విడుదలచేసిన వ్యక్తులను తిరిగి అరెస్టు చేస్తారా ? అని ప్రశ్నించగా ఈ సమస్య పరిశీలిస్తామన్నారు

అక్టోబరు 30 వరకూ మీసా కింద 474 మందిని అరెస్టు చేశారు వివరాలు : గుజరాత్ 74, పంజాబ్ 72, అస్సాం, నాగాలాండ్ 51, పశ్చిమ బెంగాల్ 37 తమిళనాడు 31, మహారాష్ట్ర 30, కేరళ 18.

ఐ. టి. ఐ. అభ్యర్థులకు ఆర్.టి.సి ఉద్యోగాలు

మంత్రి విజ్ఞప్తి

కర్నూలు నవంబరు 6

ఐ టి ఐ చదివి వచ్చిన అభ్యర్థులను ఆర్ టి సి లో చేర్చుకోవాలని చేనేత, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె వి. కేశవులు నిన్న ఇక్కడ ఆర్ టి సి రిక్రియేషన్ క్లబ్ సాంస్కృతికోత్సవాలకు ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు

1970 లో ఐ టి ఐ ఉత్తీర్ణులైనవారు యింకా నిరుద్యోగులుగా వున్నారని ఆయన అన్నారు.

సంప్రదింపులద్వారా డిమాండ్లను సాధించుకోవాలని, సమ్మెలకు దిగకూడదని ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు

సిబ్బందికి హైదరాబాదు, విజయవాడ, కర్నూలులలో మొదట ఇండ్ల సౌకర్యాలు కల్పిస్తామని తొలుత ఆర్, టి సి జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ స్వాగతంచెపుతూ అన్నారు మొత్తం సిబ్బందికి గ్రాట్యుటీ సౌకర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు

హైదరాబాదులో ఐదు లక్షల రూపాయల ఖర్చుతో వంద పడకల ఆసుపత్రి యింకా ప్రతి డివిజన్ హెడ్ క్వార్టరులో ఒక ఆసుపత్రి ఏర్పాటు చేసే ప్రతిపాదనను ప్రభుత్వంపరిశీలిస్తున్నదని ఆయన అన్నారు

సిబ్బంది శిక్షణా కాలేజీని నాగార్జున సాగర్ వద్ద స్థాపించటానికి భూమి సేకరించటం జరిగిందని ఆయన అన్నారు

వచ్చేనాలుగుసంవత్సరాల్లో అన్ని బస్సు రూట్లను జాతీయం చేస్తామని సభకు అధ్యక్షత వహించిన ఆర్. టి సి చైర్మన్ శ్రీ పి నరసింగరావు అన్నారు.

భారత్ కు లక్ష టన్నుల ఆహారం

సరఫరాకు స్వీడన్ సుముఖత

లండన్ నవంబరు 6

భారతదేశానికి స్వీడన్ లక్ష టన్నుల ఆహారధాన్యాలు సరఫరా చెయ్యడానికి సుముఖత వ్యక్తం చేసింది

బ్రసెల్స్ లో భారతరాయబారి కె. బి లాల్ స్వీడన్ ప్రభుత్వ అధికారులతో యిటీవల జరిపిన చర్చల్లో పై విషయం వ్యక్తం చేశారు

ఈలోగా యూరప్ కామన్ మార్కెట్టు దేశాలు భారతదేశానికి సరఫరా చెయ్యడానికిఅంగీకరించిన 10లక్షల టన్నులఆహార ధాన్యాలలో మొదటి షిప్ మెంటు 2 లక్షల టన్నులు డిసెంబరు నెలలో అందచేస్తాయి తర్వాత మిగిలిన ఆహార ధాన్యాల నౌకలను నిర్ణీత వ్యవధిమేరకు పంపుతారు పదిలక్షల టన్నుల ఆహారధాన్యాలలో 7 లక్షలటన్నులు వాణిజ్య అక్కౌంటులో చెల్లించబడుతుంది ఈ నెలలోనే యీ వాణిజ్యానికి ఒక రూపం యివ్వబడుతుంది

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫిషరీస్ డిపార్టుమెంట్

అనంతపురంజిల్లా పెనకచర్ల డీప్ వాటర్ నెట్టింగ్ ట్రైనింగ్ సెంటరులో డీప్ వాటర్ నెట్టింగ్ ఆపరేషన్సులో 1974–75 సంవత్సరానికి శిక్షణ పొందుటకు III వ బ్యాచికి ఫిషర్ మెన్ కమ్యూనిటీ నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు పేరు, వయస్సు, కులము చదువు నెలసరి ఆదాయము ఆధారపడినవారు మొదలగు వివరాలతో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, అనంతపూర్ వారికి ది 15–11–74 వ గాని, అలోపుగాని చేరునట్లు పంపాలి శిక్షణ చేపలు పట్టుటలో అనుభవం వున్నవారికి మాత్రమే పరిమితం వారికి డీప్ వాటర్ నెట్టింగ్ ఆపరేషన్సులో ప్రత్యేకించి అభివృద్ధి చెందిన పద్ధతులలో శిక్షణ యివ్వబడును

ఇంటర్వ్యూ మరియు సెలక్షన్ లు తరువాత తెలియచేయబడును

అభ్యర్థులు ఇంటర్వ్యూకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ అనంతపూర్ వారి ఆఫీసుకు వారి స్వంత ఖర్చులతో హాజరు కావాలి

శిక్షణాకాలం 3 నెలలు శిక్షణపొందుటకు సెలక్టు చేయబడిన–అభ్యర్థులకు బోర్డింగ్ లాడ్జింగ్ వసతుల ఖర్చుల కొరకు ఒక్కొక్క అభ్యర్థికి నెలకు 60/ రూపాయలు చెల్లించబడును వారు శిక్షణ పొందే కాలంలో శిక్షణ యిచ్చే స్థలంలోనే వుండాలి

ఈ శిక్షణ ఆంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాలలో నివసించే ఫిషర్ మెన్ లకు మాత్రమే ఉద్దేశించబడింది బోధనా భాష తెలుగు ప్రాక్టికల్ శిక్షణ ఫిష్ ఫారమ్ లలోను రిజర్వాయర్లలోను యివ్వబడును

శిక్షణ పొందిన అభ్యర్థులకు 5 (ఐదు) కిలోల నైలాన్ దారం 50 శాతం సబ్సిడీక్రింద సప్లయి చేయుటకు నిర్ణయించబడింది.

వయస్సు : ఈ శిక్షణ పొందుటకు 18 30 సంవత్సరముల మధ్య వయస్కులుగల అభ్యర్థులు అర్హులు సెలక్షన్ కమిటీచేత ప్రత్యేకమైనదిగా భావించినట్లయితే వయో పరిమితి సడలించబడును.

విద్యార్హతలు : 5 వ తరగతి ఆపైన చదివినవారికి ప్రాధాన్యత యివ్వబడును లేకపోతే చదువను వ్రాయను వచ్చివుండవలెను

ఇతర వివరాలు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ అనంతపూర్ వారి నుండి పొందవచ్చును.

అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్,
అనంతపూరు.

గ్రోమికో

(1 వ పేజీ తరువాయి)

ఏర్పాటు చేసుకోడానికి సిద్ధంగావుంది

యూరప్ లోను అంతర్జాతీయంగాను సయోధ్య నెలకొనేందుకు సోవియట్ యూనియన్, ఫ్రాన్సుల మధ్య సంబంధాలు ప్రధానమైన పాత్ర నిర్వహిస్తాయని, డిసెంబరు 5 వ తేదీనుండి 7 వ తేదీ వరకు బ్రెజ్నేవ్ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆ సంబంధాలు మరింత పటిష్ఠవంతం అవుతాయని గ్రోమికో ఆశాభావం వ్యక్తం చేశారు

చైనాతో సంబంధాలకుతృప్తి

చైనాతో సాధారణ సంబంధాలకు సోవియట్ యూనియన్ కాయశక్తులా కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు

అయితే సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధకులతో కరచుకట్టిన తీవ్రవాదులతో మిలాఖత్ అయ్యే పెకింగ్ చర్యలను తిప్పి కొడతాము అని కూడా ఆయన హెచ్చరించారు

క్రెమ్లిన్ లోని సమావేశం హాలులో జరిగిన ఈ సభకు పార్టీప్రధానకార్యదర్శి బ్రెజ్నేవ్ దేశాధ్యక్షుడు పొడోర్నీ ప్రధాని కొసిగిన్ తదితర అగ్రనాయకులు, అధికార్లు హాజరయ్యారు

ఆసియా సమిష్టి భద్రత

భారత ఉపఖండంలో సానుకూల పరిణామాలను గ్రోమికో ప్రస్తావించారు ఆసియాలో సమిష్టి భద్రత ఆవశ్యకతను నొక్కి చెప్పారు

సైప్రసునుండి విదేశీ సైన్యాలన్నీ ఉపసంహరించుకోవాలని, సైప్రస్ ప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే అవకాశం ఇవ్వాలని డిమాండుచేశారు

పశ్చిమాసియాపై జెనీవాసభ వెంటనే ప్రారంభం కావాలన్నారు అరబ్ పాలస్తీనా ప్రజల న్యాయమయిన పోరాటాన్ని బలపరిచారు

విభిన్న సామాజిక వ్యవస్థలు, సిద్ధాంతాలున్నా అమెరికా సోవియట్ లు శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికగా సంబంధాలు పెంపొందించుకోవచ్చునని చెప్పారు

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ను సర్వంసహాధికారం కలిగిన స్వతంత్ర దేశంగా రూపొందించడం సోషలిస్టు దేశాలు సాధించిన బ్రహ్మాండమైన విజయమని గ్రోమికో తెలిపారు

యూరప్ భద్రతాసభ తక్షణ ఏర్పాటుకై ఆయన విజ్ఞప్తి చేశారు

లారీ కిరాయి రేట్ల అమలు

విజయవాడ, నవంబర్ 7

చిత్తూరు, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, విశాఖ శ్రీకాకుళం జిల్లాలలో లారీ కిరాయి రేట్లను అమలుజరుపుతున్నట్లు తమకు సమాచారం అందిందని ఆంధ్ర ప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి కేశవరావు నేడిక్కడ ప్రకటించారు

వరంగల్ ఖమ్మం హైదరాబాద్ జిల్లాలలో యిదివరకే దీనిని అమలుపరుస్తున్నారు మిగతా జిల్లాలలో వెంటనే దీనిని అమలు జరపాలని శ్రీ కేశవరావు కోరారు

రాష్ట్ర అసోసియేషన్ ఆదేశానుసారం రేట్లు అమలు జరుపుతున్న అసోసియేషన్లకు దీనితో సహకరిస్తున్న వాణిజ్య సంఘాలకు శ్రీ కేశవరావు కృతజ్ఞతలు తెలిపారు

కేరళ ప్రభుత్వానికి ఎట్టిహాని చేయరాదని ముస్లింలీగ్ నిర్ణయం

కోజికోడ్ నవంబరు 6

కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యల్లోనూ పాల్గొనరాదని కేరళ ముస్లింలీగ్ కార్యవర్గం నేడిక్కడ నిర్ణయించిందని తెలుస్తున్నట్లు పి టి ఐ కథనం

సమావేశం ఆరు గంటలపాటు జరిగింది రాష్ట్ర రాజకీయ పరిస్థితిని, తీవ్ర ఆహార సంక్షోభాన్ని చర్చించామని భారత ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కోయా, రాష్ట్ర శాఖ అధ్యక్షుడు తంగల్ పత్రికల వారికి చెప్పారు

విద్యార్థుల నిరాహార దీక్షలు

కోర్కెల వారం సందర్భంగా

విజయవాడ నవంబరు 7

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సమాఖ్య పిలుపు నందుకుని విద్యార్థుల కోర్కెలవారం సందర్భంగా నెల్లూరు కొత్తగూడెం రేపల్లెలో రిలేనిరాహారదీక్షలను చేపట్టారు

రేపల్లెలో నిన్న ఈ రోజు జూనియర్ కాలేజీవద్ద ఏర్పాటు చేసిన నిరాహారదీక్ష శిబిరంలో అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు

ఈ రోజు నిరాహార దీక్షలలో ప్రకాశ్ బాబు, రవిచంద్ర శివన్నారాయణ సుబ్బారావు సాంబశివరావు సుభాష్ బాబులు పాల్గొన్నారు

శ్రీ రాజేంద్రప్రసాద్ నాయకత్వాన నిన్న జరిగిన కార్యక్రమంలో మస్తాన్ రావు పరంధామయ్య ఆనంద్ లు పాల్గొన్నారు

కొత్తగూడెంలో

కొత్తగూడెం, నవంబరు 7

విద్యార్థుల కోర్కెల వారం సందర్భంగా నేడిక్కడ నాలుగవరోజు నిరాహారదీక్షలో సత్యనారాయణ కనకయ్య రామమోహన్ సత్యనారాయణ, జాంపిర్ పాషా ఎ కనకయ్య శ్రీరాములు వెంకట్రావు వెంకటసుబ్బారావులు పాల్గొన్నారు

మూడవ రోజు నిరాహారదీక్షలో రాజయ్య చంద్రశేఖర్ భాస్కర్ యూసఫ్ రాజారావు జానకిరామయ్యలు పాల్గొన్నారు

నిరాహార దీక్షల సందర్భంగా అక్కడ చేరిన ప్రజల నుద్దేశించి రేపటి సమ్మెలో పాల్గొనవలసిందిగా విద్యార్థులందరికి శ్రీ షేక్ ఇమామ్ విజ్ఞప్తి చేశారు

నెల్లూరులో

నెల్లూరు, నవంబరు 7

నెల్లూరు విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన నేడిక్కడ కలెక్టర్ కార్యాలయంముందు పెద్దయెత్తున విద్యార్థులు నిరాహారదీక్షలను ప్రారంభించారు

ప్రత్యేకంగా నిర్మించిన షామియానాలో శ్రీయుతులుభాస్కర్,పాండునారాయణ,జయ రెడ్డి సుబ్బారెడ్డి యస్ గురుప్రసాద్ మరో ఆరుగురి నాయకత్వాన జరుగుతున్ననిరాహార దీక్షలో వి ఆర్ కాలేజీ కె ఎ సి కాలేజీ వేదా సంస్కృత కాలేజీ విద్యార్థులు పాల్గొంటున్నారు

జిల్లా యువజన, విద్యార్థి నాయకులు శ్రీ ఎస్ వెంకటయ్య, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రామచంద్రయ్యలు నిరాహారదీక్ష ఏర్పాట్లను చూశారు

అమోనియా యూనిట్ ఉత్పత్తి ప్రారంభం

అహ్మదాబాద్, నవంబరు 7

ఇక్కడకు 35 కిలోమీటర్ల దూరంలో వున్న కలోల్ వద్ద ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ కుచెందిన రు 81 కోట్ల వ్యయంతో నెలకొల్పిన ఎరువుల కర్మాగారంలో అమోనియా యూనిట్ నిన్న ఉత్పత్తిని ప్రారంభించినట్లుకార్పొరేషన్ చైర్మన్ శ్రీ జస్వంత్ మెహతా తెలిపారు

ఈ యూనిట్ కు రోజుకు 900 టన్నుల అమోనియాను ఉత్పత్తిచేసే శక్తి వుంది

వరికోతలద్వారా పార్టీకి విరాళం

భద్రాచలం నవంబరు 7

భద్రాచలం తాలూకా, కన్నాపురం, ధూంకిరాపుపేట గ్రామాల గిరిజనులు, పురుషులు స్త్రీలు 24 మంది నవంబర్ 2 న వరికోతకోసి వారికివచ్చిన కూలి ఒక బస్తా ధాన్యం కమ్యూనిస్టు పార్టీకి నిధి క్రింద యిచ్చారు

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ సూపాటొజ్జి నాయకత్వాన ఈ కార్యక్రమం జరిగింది

ఇండోర్ నవంబరు 7

రెండు రోజుల పర్యటనకై రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడకు వచ్చారు

బ్రహ్మానందరెడ్డి

(1 వ పేజీ తరువాయి)

యని, అందుచేత వాటికి సమాధానం చెప్పడమే కష్టమని అన్నారు

ఎన్నికైన ప్రతినిధులను వెనక్కు పిలిచే అంశంపై రాజ్యాంగ చట్టం రూపొందించేటప్పుడే ప్రముఖ న్యాయ నిపుణులు శ్రీ బి ఎన్ రావు డా॥ అంబేద్కర్ పండిట్ నెహ్రూలాంటి వారు చర్చించారని పెద్ద దేశమైన మన దేశంలో అది సాధ్యంకాదని త్రోసిపుచ్చడం జరిగిందని అన్నారు

విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేయాలని ప్రభుత్వంలో వున్న నాయకులతో సహా పలువురు అంగీకరించారని ఇందుకు రాధాకృష్ణ కమిషన్ కొఠారి కమిషన్ లాంటివి కొన్ని సిఫార్సులు చేశాయని ఆ రంగంలో శ్రీ జయప్రకాశ్ కూడా కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వవచ్చునని అన్నారు

వ్యక్తుల ప్రమేయం లేకుండా వివిధ సమస్యలను అవగాహన చేసుకొనే పక్షంలో ఆ సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన అన్నారు

సమస్య ఒకటే గావచ్చును అయితే ఒక వ్యక్తి ఆ సమస్యను చేపట్టినప్పుడు బీహారులో లాగా ప్రజల దృష్టిని ఆకర్షిస్తుందని అన్నారు

రాంచీలో బంద్ విఫలం

రాంచి, నవంబరు 6

జయప్రకాశ్ యిచ్చిన "బీహార్ బంద్' రాంచీలో ఏ మాత్రం జరగలేదని నగరంలోనూ, చుట్టుపట్లా ప్రజాజీవితం సాధారణంగానేవుందని పి టి ఐ కథనం.

షాపులు, ఆఫీసులు, పరిశ్రమలు, విద్యాసంస్థలు పూర్తి హాజరుతో , మామూలుగా నిర్వహించబడ్డాయి రిక్షాలు, బస్సులు టాక్సీలు ఇతర వాహనాలన్నీ యధావిధిగా తిరిగాయి కొందరిని నిన్ననే అరెస్టుచేయడం జరిగింది రాంచీలో బంద్ వాతావరణమే లేదని పి టి ఐ కథనాన్నిబట్టి తెలుస్తోంది

ఇంకా సమస్తిపూర్, నలందా, దర్భంగా, బీహార్ షరీఫ్ లలో కేవలం పాక్షికంగా బంద్ జరిగింది

ఉక్కునగరం జెంషెడ్ పూర్ లోబంద్ ను ఎవరూ పాటించలేదు అలాగే ఛోటా నాగపూర్ డివిజన్ లో బంద్ ప్రభావం లేదని అధికార వార్తలు తెలిపాయి

పాట్నా పశ్చిమాన దానాపూర్ మార్కెట్లను వ్యాపారులు మూసి వేశారు ఉదయం సంపూర్ణ సమితి ప్రదర్శన జరిపింది.

తూర్పు రైల్వేకు రు. 5 లక్షల నష్టం

ఇటీవల జరిగిన మూడురోజుల బీహార్ బంద్ లో తూర్పు రైల్వేకు రు 5 లక్షల నష్టం వచ్చిందని రైల్వే ప్రతినిధి నేడు కలకత్తాలో ప్రకటించారు

బంద్ వల్ల రైల్వేలు 11 వేల వ్యాగన్ దినాలను కోల్పోయాయి 4400 వ్యాగన్లను అత్యవసర సరకులను లోడ్ చేయలేక పోయాయి 1362 వ్యాగన్లకు బొగ్గును ఎక్కించలేక పోయాయి

నేటి బంద్ లో పట్టాలు పీకివేయడంవల్ల సమస్తిపూర్ డివిజన్ లో 12మైళ్ల, పాసింజర్ గూడ్సు బళ్లు నిలిచి పోయాయి

బరౌనీ పట్టణంలో వ్యాపారులు షాపులు మూసివేసి బంద్ పాటించారు రిక్షాలు టాక్సీలు మాత్రం యధావిధిగా తిరిగాయి

పాసెంజరుబస్సు చెట్టుకు ఢీ: 15 మందికి గాయాలు

భద్రాచలం నవంబరు 7

భద్రాచలం వస్తున్న పాసెంజరు బస్సు యిక్కడికి 40 కిలోమీటర్ల దూరంలోవున్న మామిళ్ళగూడెంవద్ద చెట్టుకు గుద్దుకున్నందువల్ల, బస్సులోని 15 మంది ప్రయాణీకులకు గాయాలు తగిలాయి బస్సు స్టీరింగ్ తప్పి రోడ్డుమీదనుండి దూరంగాపోయి చెట్టుకు గుద్దుకోవడంతో దాని కమాన్ ప్లేటు కూడా విరిగిపోయింది

ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వుంది గాయపడిన వారినందరినీ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

ప్రతి 12 నిమిషాలకు ఒక ఆత్మహత్య

న్యూఢిల్లీ నవంబరు 6

భారతదేశంలో ప్రతి 12 నిమిషాలకు ఒక ఆత్మహత్య జరుగుతోందనీ, యిది మానసిక ఆరోగ్యానికి సంబంధించిన పెద్ద సమస్య అని అఖిలభారత క్లినికల్ సైకాలజిస్టుల ఐదవ సదస్సులో బెంగుళూరుకు చెందిన ఒక మనస్తత్వ శాస్త్రవేత్త శ్రీ ఆర్ హెగ్డే నేడు తెలియజేశారు

పైన తెలిపిన ఆత్మహత్యల్లో అత్యధిక భాగం నీళ్ళల్లో పడి, క్రిమి సంహారక మందులు తాగి జరిగినవేనని చెప్పారు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు మొండి రోగాలు జీవితంపై విసుగు గృహకలహాలేనని తెలిపారు

హైదరాబాద్ లో నేడు

హైదరాబాదు విద్యార్థి ఫెడరేషన్ 8 వ మహాసభ సాయంత్రం 4 గం॥లకు స్థానిక సరస్వతి పరిషత్ హాలులో ప్రారంభం అవుతుంది

రెండు రోజులపాటు జరిగే యీ మహాసభను అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి కె చంద్రప్పన్ ప్రారంభిస్తారు



ఐ ఎ యఫ్ ఎయిర్ మెన్ ల రిక్రూట్ మెంట్

ఎలక్ట్రీషియన్ & రాడార్ మెకానిక్స్ (గ్రూపు I) ఇతర సాంకేతిక ట్రేడ్స్ (గ్రూప్ II) సాంకేతికంకాని ట్రేడ్స్ (గ్రూప్ III నుండి V వరకు) కొరకు ఎయిర్ మెన్ ల రిక్రూట్ మెంట్ షెడ్యూలు ఈ క్రింద ఇయబడినది

తేది	రోజు	సమయము	స్థలము
12 11 74	మంగళవారం	08 00 గంటలు	ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు (బొవెన్ పల్లి వద్ద) హైదరాబాదు 500019
19–11–74	మంగళవారం	08 00 గంటలు	

అర్హత : అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ కు చెందినవారు మాత్రమే అయివుండాలి

వయస్సు: (1)గ్రూప్ I: 22 11 1952 మరియు22 11 1958 మధ్య పుట్టినవారు మాత్రమే (2)గ్రూప్ II నుండి V: 15 5 1955 మరియు 15 11 1958 మధ్యపుట్టినవారు అర్హులు.

విద్యార్హతలు : ఎలక్ట్రీషియన్స్ (గ్రూప్ I) కేంద్రప్రభుత్వ సబార్డినేట్ సర్వీసెస్ లో రిక్రూట్ అవడానికి రాష్ట్ర పాలిటెక్నిక్ నుండి కనీసం రెండవ తరగతి డిప్లొమా లేదా ఐ టి ఐ నుండి రెండవ తరగతి జాతీయ అప్రెంటిస్ షిప్ కోర్సు సర్టిఫికెట్ (భారత ప్రభుత్వంచే గుర్తింపబడినది) డిప్లొమా సర్టిఫికెట్ ఎల్ ఇ ఇ ది అయివుండాలి II రాడార్ మెకానిక్స్ (గ్రూప్ I) ఎలక్ట్రానిక్స్ ఒక సబ్జక్టుగా టెలికమ్యూనికేషన్ / రేడియో / ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పరీక్షలో డిప్లొమా లేదా బ్రిటిష్ రేడియో ఇంజనీరింగ్ ఇన్ స్టిట్యూట్ గ్రాడ్యుయేట్ షిప్ ఇంటర్మీడియెట్ పరీక్ష లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఇండియా) గ్రాడ్యుయేట్ షిప్ యొక్క ఇంటర్మీడియెట్ పరీక్ష (III ఇతర సాంకేతికం కాని ట్రేడ్ లు : మెట్రిక్ లేదా దానితో సమానమైనది సాంకేతిక ట్రేడ్ లకు భౌతిక, రసాయనశాస్త్రాలు, గణితం అవసరం అన్ని ట్రేడ్ లకు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం (వ్రాయటం, మాట్లాడటం) అవసరం

కనీస శారీరక అర్హతలు : ఎత్తు : ఎమ్ టి డి ట్రేడ్ 165 10 సెం మీ ఐ ఎ. ఎస్/సి 170 సెం మీ, జి టి ఐ 167 64 సెం మీ ఇతర ట్రేడ్ లు 152 40 సెం మీ బరువు : 47 67 కిలోలు ఛాతి : 76 20 సెం మీ 81 28 సెం మీ వరకు పెంచగల గాలి కంటిచూపు వినడం ఆరోగ్యం మామూలుగా ఉండాలి చెవులలో గుబిలి ఉండరాదు

సర్వీసు నియమ నిబంధనలు : 6 సంవత్సరాల రిజర్వు సర్వీసుతో 15 సంవత్సరాల రెగ్యులర్ సర్వీసు 55 సంవత్సరాల వరకు పొడిగించబడును.

శిక్షణా కాలంలో	శిక్షణ తరువాత
జీతము, అలవెన్సు : గ్రూపు I కు మొత్తం నెలకు రు 270/–	బేసిక్ పే & అలవెన్సు నెలకు రు 400/– వరకుఉంటుంది మాస్టర్ వారెంట్ ఆఫీసర్ ర్యాంక్ వరకు ప్రమోషన్ తరువాత నెలకు రు 960/–
గ్రూపు II నుండి V వరకు నెలకు రు 190/–నుండి రు 270/– వరకు వుంటుంది (ఎలాట్ చేయబడిన ట్రేడు గ్రూపు మీద ఆధారపడిఉంటుంది)	బేసిక్ పే & అలవెన్సు నెలకు రు 300 మరియురు 350/– మధ్య ఉంటుంది మాస్టర్ వారెంట్ ఆఫీసర్ ర్యాంక్ వరకు ప్రమోషన్ తరువాత నెలకు రు 800/– మరియు రు 850/– వరకు వుంటుంది. (నిర్ణయించిన ట్రేడు, గ్రూపులపైన ఆధారపడి వుంటుంది)

శిక్షణా కాలంలోను శిక్షణ తరువాత వెల్ ఫేర్ ఫెసిలిటీస్ కు, అదనంగా ఉచితంగా ఆహారం వసతి మొదటిసారిగా బట్టలు వైద్యం ఆటలు

సెలవు అర్హతలు : సర్వీసు అవుసరాలకు లోబడి 60 రోజులు యాన్యువల్, 30 రోజులు కాజువల్ సెలవులు ఉచిత రైల్వే వారెంటు యితర ప్రయాణ రాయితీలు

కావలసిన సర్టిఫికెట్లు : (ఎ) మెట్రిక్ / ఎస్ ఎస్ ఎ / హెచ్ ఎస్ సి. ఎస్ ఎస్ ఎల్ సి అసలు బోర్డు ఆఫ్ ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్, మార్కుల పత్రం/మార్కుల మెమొరాండం, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్లు అనుమతించబడవు (బి) ఐ టి ఐ అభ్యర్థులకు అసలు డిప్లొమా సర్టిఫికెట్ /జాతీయ అప్రంటిస్ షిప్ సర్టిఫికెట్ లేదా బ్రిటిష్ రేడియో ఇంజనీరింగ్ ఇన్ స్టిట్యూట్ గ్రాడ్యుయేట్ షిప్ యొక్క ఇంటర్మీడియెట్ పరీక్ష పాస్ సర్టిఫికెట్ లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఇండియా) గ్రాడ్యుయేట్ షిప్ యొక్క ఇంటర్మీడియెట్ పాస్ సర్టిఫికేట్ (సి) గజిటెడ్ ఆఫీసర్ /ప్రధానోపాధ్యాయుడు/ప్రిన్సిపాల్ చే గడచిన ఆరునెలల్లో సంతకం చేయబడిన నడవడి సర్టిఫికెట్

నోట్ : ఒకసారి తిరస్కరింపబడిన అభ్యర్థులు గడచిన పరీక్ష జరిగి 3 నెలలైతే తిరిగి హాజరుకావచ్చును సెలక్షన్ తగిన టెస్టులు మెడికల్ పరీక్షలటెస్టులు 6 నుండి 8 రోజులు జరుగుతాయి అభ్యర్థులు తమకు తామే బోర్డింగ్ లాడ్జింగ్ వసతులు ఏర్పరచుకోవాలి తమ పెన్ను వ్రాసుకునే పాడ్ వారే తెచ్చుకోవాలి మొదటిరోజు అంగీకరించబడిన అభ్యర్థులే తరువాత రోజులలో అంగీకరించబడుదురు

మాతృభూమి సేవకొరకు ఎయిర్ ఫోర్సులో చేరండి

davp-682 (264)/74.


50 వ రోజు
కొమినేనిప్రసాద్ సమర్పించు లక్ష్మీరమణ కంబైన్స్
ఇంటింటి కథ
దర్శకత్వం-కూర్పు కె సత్యం నిర్మాత కాకర్లకృష్ణ
మాటలు రంగనాయకమ్మ, సంగీతం రమేష్ నాయుడు
ఆంధ్ర నైజాం రాయలసీమ
జ్యోతి పిక్చర్స్, ఎలైడ్ ఫిలింస్, జయలక్ష్మి పిక్చర్స్
SARADA

బ్యాంకు మేనేజరుతో సహా ముగ్గురి అరెస్టు
బొంబాయిలో

బొంబాయి నవంబరు 7

నగరంలోని ఒక బ్యాంకు మేనేజరును, ఎక్కౌంటెంట్‌ను ఒక ఖాతాదారును నిన్న రు 20 లక్షల మోసంతో సంబంధ మున్నదన్న ఆరోపణపై అరెస్టుచేశారు

ఈ సంవత్సరం ఏప్రిల్ జూన్ మాసాల మధ్యలో రు 20 లక్షల మేరకు బ్యాంకు లెక్కలు తారుమారుచేసి మోసంచేసినట్లు వర్ధమాన్ కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజరు చంద్రకాంత్ ఒధావ్‌జీషాను ఎకౌంటెంట్ అనిల్ కుమార్ రాంలాల్ సుతారియా ఖాతాదారు హరేంద్రరా రాంచోడ్‌లాల్ పెద్యాపై ఆరోపించబడింది

కోజికోడ్ కాలేజీలో జర్నలిజం కోర్సు

కోజికోడ్, నవంబరు 7

కోజికోడ్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బి ఏ లో జర్నలిజం కోర్సును ప్రారంభించేందుకు కాలికట్ యూనివర్సిటీ సిండికేట్ ఆమోదించింది

చిత్తూర్ ప్రభుత్వ కళాశాలలో ఎం కాం కోర్సు, కాలికట్ వైద్య కళాశాలలో సోషల్ అండ్ మెడికల్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో ఎం డి కోర్సుతోపాటు కాలికట్‌లోని ఫాతమంగళం వద్దవున్న రీజనల్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్, మెకానిక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ [illegible] పోస్టుగ్రాడ్యుయేట్, పరిశోధనలు ప్రారంభించేందుకు కూడా సిండికేటు ఆమోదం తెలిపింది

భారతసాంకేతికసంస్థ విద్యార్థుల సమ్మె

కాన్పూర్ నవంబర్ 8

ఇక్కడగల భారత సాంకేతిక సంస్థకు చెందిన 2 వేలమంది విద్యార్థులు సంస్థ డైరెక్టర్ శ్రీ ముధానా అధ్యక్షులు శ్రీ యస్ హెచ్ జహీర్‌ను తొలగించాలని డిమాండ్‌చేస్తూ నిరవధిక సమ్మె చేస్తున్నారు

గత ఆరురోజుల నుండి విద్యార్థులు దఫాలవారి నిరాహారదీక్షలు చేస్తున్నారు

14 న హిందూ మహాసముద్ర సభ

న్యూఢిల్లీ నవంబరు 8

హిందూ మహాసముద్ర అంతర్జాతీయ మహాసభకు విదేశాంగమంత్రి శ్రీ వై బి చావన్ నవంబర్ 14 న ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు

ప్రపంచ శాంతి సంఘం ఆఫ్రోఆసియా సంఘీభావ సంస్థలు సంయుక్తంగా జరిపే ఈ సభ మూడు రోజులపాటు జరుగుతుంది 40 దేశాల నుండి ప్రతినిధులు దీనికి హాజరవుతారు డిగోగార్షియాలో అమెరికా అణ్వాయుధ యుద్ధ స్థావరం ఏర్పాటును ఖండించడానికి ఈ సభ జరుగుతోంది

హిందూమహాసముద్రంలో విదేశీ సైనిక స్థావరాల గురించి సభ చర్చించి, ఆ ప్రాంతంలో శాంతిమండలం ఏర్పాటుచేసే విషయం పరిశీలిస్తుంది అని నిర్వాహకసంఘం ఒక ప్రకటనలో తెలిపింది

రేడియో

శనివారం — నవంబరు 9

శక 1896 ... కార్తీక 18

హైదరాబాదు — (ఎ)

400 4 మీ (7140 కిలోసై)

6 00 వందేమాతరం: 6 02 మంగళధ్వని కార్యక్రమ వివరణ: 6 10 భక్తిరంజని అన్నమాచార్య, రామదాస్, నారాయణ దాసుల కీర్తనలు: 7 15 సంగీత శిక్షణ 7 30 చిత్రసీమ పసిడి మనసులు, సారంగధర, తిరుపతి: 7 45 సంగీత సుధ: ఓ ఎస్ బాలసుబ్రహ్మణ్యం: 8 20 వి ఎస్ అనంతరావు: వీణ: 1 10 చిత్రసీమ: కన్నవారి కలలు, జగదేక వీరుడు, జీవన తరంగాలు జీవితరంగం: 1 30 వి ఎస్ అనంతరావు: వీణ: 2 10 లలిత సంగీతం: శాంతకుమారి, యమ్ యస్ రామారావు రత్నం, లక్ష్మి, రమ: 5 30 లలితసంగీతం: 8 00 మీరు కోరిన పాటలు 9 30 నందలాల్ ఘోష్: సరోద్: 10 45 ఉస్తాద్ షరాఫత్ హుస్సేన్‌ఖాన్: గాత్రం నశీర్ హుస్సేన్‌ఖాన్: గాత్ర సహాయం: 12.00 ప్రసార సమాప్తి

విజయవాడ

857 1 మీ (1880 కిలోసై)

6 00 వందేమాతరం: 6 05 భక్తిరంజని: దేశభక్తిగేయం శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, భజనలు 7 15 సంగీత శిక్షణ (సినియర్లకు): 7 45 రంగస్థలి: 11 45 చిత్ర తరంగిణి బంగారు కలలు పండంటి సంసారం గౌరి, అల్లూరి సీతా రామరాజు 12 00 శాస్త్రీయ సంగీతం: 1 20 లలిత సంగీతం: పి ఎస్ ప్రభాకరరావు 2 10 ఎస్. కళావతి: వీణ: 6 20 చిత్రతరంగిణి మనుష్యుల్లో దేవుడు: 8.00 యువవాణి అయ్యో కవీశ్వరా: నాటిక: 8 30 లలిత సంగీతం: పి ఎస్ ప్రభాకరరావు: 9 15 ఆంధ్రదేశంపై జైన ప్రభావం రూపకం 9 30 నందలాల్ ఘోష్: సరోద్ 10 45 ఉస్తాద్ షరాఫత్ హుస్సేన్‌ఖాన్: గాత్రం 12 00 ప్రసార సమాప్తి,

ఇన్‌లాండు లెటర్లపై అడ్వర్‌టైజ్‌మెంట్లు

న్యూఢిల్లీ, నవంబరు 8

ఇన్‌లాండ్ లెటర్సుమీద కార్డుల మీద ఇకముందు ప్రభుత్వ అడ్వర్‌టైజ్‌మెంట్లు ముద్రించబడతాయి

ఇందువలన మామూలుగా వుండే వ్రాసుకొనే స్థలం ఏమాత్రం తగ్గదు

ఈ విషయాన్ని తంతి తపాలా బోర్డు ఛైర్మన్ శ్రీ ఎస్ వి. వినాయ్ పత్రికా విలేకరులకు తెలియ చేశారు

కుటుంబ నియంత్రణ చిన్న మొత్తాల పొదుపుకు సంబంధించి మొదటగా రెండు అడ్వర్‌టైజ్‌మెంట్లు ముద్రించబడతాయని తెలిపారు

దాదాపు 100 కోట్ల పోస్టుకార్డులు, 70 కోట్ల ఇన్‌లాండు లెటర్సు దేశంలోని 5 లక్షల గ్రామాలకుపైగా పంపబడతాయని తెలిపారు

ఇప్పుడున్నట్లు రూపాయి పైసల్లోగా కుండా అన్ని పోస్టు స్టాంపులమీద జనవరి నుండి పైసలు ముద్రించబడతాయని తెలిపారు

అంతర్జాతీయ పోస్టల్ యూనియన్ సిఫార్సుమేరకు విమాన టపా లెటర్లను కొత్త పద్ధతిలో జనవరి నుండి ముద్రించడం జరుగుతుందని కూడా ఆయన తెల్పారు


అభ్యుదయ కర్షకులుగా పేరు పొందండి!
నూ-స్పార్టిన్ వాడండి!
[ఉప పోషక విట పదార్థములున్న మిశ్రమ ఎరువు]
ఆధునిక వ్యవసాయమునకు అత్యాధునికమైన ఎరువు నూ-స్పార్టిన్
మీ పైరులకు కావల్సిన ఉప పోషక పదార్థములు కలిగివున్న మిశ్రమ ఎరువు నూ-స్పార్టిన్
తయారు చేయువారు
స్వాతి ఇండస్ట్రీస్ (ప్రై) లి. బొంబాయి
వివరములకు
స్వాతి సేల్స్ కార్పొరేషన్
260-3/2 [illegible] గాంధీనగర్, విజయవాడ-520003


నేడే విడుదల!
ఉదయం ఆటతో
హేమమాలిని
అజీత్ జయశ్రీ టి
విజయవాడ శ్రీవెంకటేశ్వర A.C.
వైజాగ్-సంగీత్ A.C.
మేరాగావ్ మేరాదేశ్ తరువాత ధర్మేంద్ర, వినోద్‌ఖన్నా బందిపోటు దొంగలుగా పోటీపడి నటించిన చిత్రం
K.M.K. ఫిలింస్
A
పత్థర్ ఔర్ పాయల్
సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
కలర్
సీడెడ్: వసుంధర కంబైన్స్
వసుంధర రిలీజ్

సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి

మీకు పిల్లలు కలుగలేదని నిరాశపడవద్దు ఎందువల్లనంటే లక్నో జన్ ఆరోగ్యసదన్ అసుపత్రిలో అనుభవశాలురైన వైద్యులు 45 సం॥ల వయస్సు వరకు సంతాన హీనులకు పిల్లలు పుట్టడం సాధ్యం కాగల పెక్కు భారతీయ మూలికా ఔషధాలను కనిపెట్టారు వేలాదిమంది ఈ మహత్తర విధానముతో సంతానప్రాప్తిపొందారు పిల్లలుకావాలనేదంపతులువ్యయంగావచ్చిసంప్రదింతండి గమనిక: పరీక్షఫీజు రు 20

ఆస్త్మా (ఉబ్బసం) ఎపిలెప్సి (మూర్ఛ)

పై దీర్ఘవ్యాధులకు కూడా సంప్రదించండి

ప్రపంచంలో తొలిసారిగా డా మహేష్‌శాస్త్రి—స్వయంగా కనిపెట్టిన "సీడిల్ క్యూర్" సూది చికిత్సద్వారా నివారణ చెయ్యబడగలవు రోగిచెవిలో ఏనొప్పిలేకుండా సూదితో పొడవడం మూలంగా వ్యాధులు సమూలంగా నివృత్తి అవుతాయి

గమనిక:— రుసుము ప్రతిఒక్కరికి రు 10 మందుల ఛార్జీలు అదనం మందులన్నీ డాక్టరుగారివద్దనే లభించగలవు

జన్ ఆరోగ్యసదన్ ఆయుర్వేదాచార్య డా॥ మహేష్‌శాస్త్రి (రిజిస్టర్డు ఫిజిషియన్ అండ్ సర్జన్) వ్యాధిగ్రస్తుల కోరికపై ఈ క్రిందిచోట్ల క్యాంపు చేస్తున్నారు స్వయంగా సంప్రదించండి

విజయవాడ 8—11—74 వరకు హోటల్ శ్రీ కాంతి గాంధీనగర్

గుంటూరు	10 నుండి 11 వరకు ఉడిపి శ్రీ కృష్ణభవన్ స్టేషన్‌రోడ్
ఒంగోలు	17—11—74 హోటల్ అభిలాష్ జి టి రోడ్
నెల్లూరు	18 నుండి 19 వరకు శ్రీ కోమలలాడ్జి కెనరా బ్యాంకు ఎదుట
కడప	20—11—74 ద్వారకాలాడ్జి
తిరుపతి	21—11—74 బాలాజీలాడ్జి
మదనపల్లి	22—11—74 జ్యోతిలాడ్జి ఏ టి యం రోడ్.
అనంతపురం	23—11—74 హోటల్ ఆరాం న్యూటౌన్.
కర్నూలు	24 నుండి 25 వరకు ఉడ్‌లాండ్స్ హోటల్

రోజూ సంప్రదించువేళలు ఉదయం 9 గం॥నుంచి మధ్యాహ్నం 3 గం॥వరకు

H O జన్ ఆరోగ్య సదన్, లక్నో—5 (యు పి)

Suvarna


ఇంతటి ఆకర్షణీయమైన నాయకీనాయకుల రూపకల్పన మీరెన్నడూ చూసివుండలేదు
7 వ వారం
సురేష్ మూవీస్
చక్రవాకం
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత డి రామానాయుడు దర్శకత్వం: వి మధుసూదనరావు
విడుదల: ఆంధ్రప్రదేశ్ నవయుగ ఫిలింస్
రిలీజ్ రైట్సు: ఆంధ్ర (గుంటూరు జిల్లా మినహా) శ్రీ వెంకటరమణా పిక్చర్స్, కాకినాడ

దసరాబుల్లోడు - బంగారుబాబు - మంచిమనుషులు

మొదటివారం

దసరాబుల్లోడు	29 కేంద్రములలో	37 థియేటర్లలో	1090 ఆటలకు	10,41,403 రూపాయలు
బంగారుబాబు	29 కేంద్రములలో	39 థియేటర్లలో	936 ఆటలకు	10,27,466 రూపాయలు
మంచిమనుషులు	29 కేంద్రములలో	37 థియేటర్లలో	925 ఆటలకు	11,40,555 రూపాయలు

రెండవ వారం

దసరాబుల్లోడు	29 కేంద్రములలో	29 థియేటర్లలో	656 ఆటలకు	6,09,082 రూపాయలు
బంగారుబాబు	29 కేంద్రములలో	31 థియేటర్లలో	638 ఆటలకు	5,43,720 రూపాయలు
మంచిమనుషులు	29 కేంద్రములలో	31 థియేటర్లలో	682 ఆటలకు	7,25,425 రూపాయలు

ప్రభుత్వము పెంచిన వినోదపు పన్ను మంచిమనుషుల వసూళ్ళకు తగ్గించగా రెండువారములకు

			పాతపన్నులప్రకారం
1746 ఆటలకు	దసరాబుల్లోడు	———	16,50,485 రూ॥
1574 ఆటలకు	బంగారుబాబు	———	15,71,1 86 రూ॥
1607 ఆటలకు	మంచిమనుషులు	18,65,980 రూ॥ -	16,96,345 రూ॥

దసరాబుల్లోడికన్నా 139 ఆటలు తక్కువతో మంచిమనుషులు 45,860 రూ॥ ఎక్కువ వసూలు చేసినదని తెలియపరుస్తూ దసరాబుల్లోడితో పాటు మంచిమనుషుల్ని ఆదరిస్తున్న విశాలాంధ్ర ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్న—

మీ జగపతి పిక్చర్స్

11-11-74 రాత్రి గం. 9.30 ని.లకు వివిధ భారతిలో శ్రీ నాగభూషణం & మాస్టర్ టిటూల వ్యాఖ్యానంతో ప్రత్యేక రేడియో కార్యక్రమము వినండి.

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి రాఘవాచారి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ 520004 R. No. 1138/57